జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో

పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500

కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600

Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 94 విశాఖపట్నం ఆదివారం 26 నవంబరు 2023 8 పేజీలు వెల : 5.00

## కోర్టుల చుట్టూ ఏపీ రాజకీయాలు



విజయవాడ, నవంబర్ 25, :తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో.. ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయాలపై ఆళ్ల రామకృష్ణా రెడ్డి లాంటి నేతలు న్యాయ స్థానాలను ఆశ్రయించే వారు.భూ కేటాయింపులు, మంత్రివర్గ ఆమోదంలో కుండా చేసే నిర్ణయాలపై కోర్టుకు వెళ్లేవారు. ఒకరకంగా చెప్పాలంటే అప్పట్లో కేసులకు వెళ్లి అడ్డుకోవడం అరుదు.కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విధానాలపై కోర్టులను ఆశ్రయించడం పెరిగిపోయింది.ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. ఏ పాలసీని ప్రకటించినా తెలుగుదేశం పార్టీ శ్రేణులు కోర్టును ఆశ్రయించడం పరిపాటిగా మారింది. వైసిపి ఎంపీ రఘురామకృష్ణంరాజు సైతం ఇష్టారాజ్యంగా కోర్టులో పిటిషన్ వేసిన సందర్భాలు కనిపిస్తున్నాయి.ఒకానొక దశలో వైసిపి ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాలపై కోర్టుల ప్రభావం అధికంగా ఉండేది. చాలా పథకాల విషయంలో సైతం ప్రతికూల తీర్పులు వచ్చాయి. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో అటు ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోకపోగా..ఇటు విపక్షాలు సైతం బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడంతోఏపీ విషయంలో కోర్టులో పిటిషన్లు పెరిగిపోయాయి. న్యాయ స్థానాల జోక్యం అనివార్యంగా మారింది. ఈ విషయంలో ఎల్లో మీడియా వాదన కూడా వింతగా ఉండేది. చంద్రబాబు సర్కార్ నిర్ణయం తీసుకుంటే ఒప్పు.. జగన్ సర్కార్ తీసుకుంటే తప్పు అన్న కోణంలోఎల్లో మీడియా వ్యవహరిస్తూ వచ్చింది. ప్రజా ప్రయోజనాల పిటిషన్ల వెనుక రాజకీయం దాగి ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే కొన్ని రకాలైన ప్రభుత్వ నిర్ణయాలపై కూడా కోర్టులో కేసులు ప్రతిబంధకంగా మారాయి.చాలా సందర్భాల్లో ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఆ పరిస్థితి వచ్చిందని ఎల్లో మీడియా ప్రచారం చేసింది. అందుకు తగ్గట్టుగానే ఒక సీన్ క్రియేట్ చేయాలని చూశారు. వరుసుగా కోర్టు కేసులతో జగన్ సర్కారును ఉక్కిరిబిక్కిరి చేయడానికి ప్రయత్నించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో కోర్టులే రాజకీయ వేదికగా మారిపోయాయని చెప్పడానికి ఎటువంటి అతిశయోక్తి కాదు. చాలా రకాల నిర్ణయాలపై, ప్రభుత్వ పాలసీలపై కోర్టులను ఆశ్రయించారు. కొన్నిసార్లు అడ్డుకోగలిగారు. దానినే ప్రతిపక్షాల విజయంగా చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు అదే న్యాయస్థానాల్లో తమకు చుక్కెదురు కావడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు.చట్టం, న్యాయం అందరి దృష్టిలో ఒకటేనన్న విషయాన్ని గుర్తించుకోలేకపోతున్నారు.

## తేజస్ యుద్ధ విమానంలో విహరించిన మోడి



బెంగళూరు : ప్రధాని మోడి శనివారం తేజస్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆయన సోషల్ మీడియాలో షేర్ చేశారు. ప్రస్తుతం ప్రధానమంత్రి మోడి కర్నాటకలో పర్యటిస్తున్నారు. ఈరోజు ఉదయం మోడి బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా హాల్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న తయారీ యూనిట్‌ను ప్రధాని పరిశీలించారు. అక్కడ స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్‌లో విహరించారు. ఆ ఫొటోలను ప్రధాని తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు." తేజస్ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తిచేశాను. ఈ అనుభవం చాలా అద్భుతంగా ఉంది. ఈ ప్రయాణంతో మన స్వదేశీ సామర్థ్యంపై నా విశ్వాసం మరింత పెరిగింది. మన దేశ శక్తి సామర్థ్యాల పట్ల నాకు గర్వంగా ఉంది. ఇది మన శాస్త్రవేత్తల కృషి, అంకితభావానికి నిదర్శనం. స్వావలంబనలో మనం ప్రపంచంలో ఎవరి కంటే తక్కువ కాబోమని నేను గర్వంగా చెప్పగలను. భారత వాయుసేన, డీఆర్‌డీవో, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)కు హృదయపూర్వక అభినందనలు " అని మోడి రాసుకొచ్చారు. ఎయిర్‌ఫోర్స్, భారత నేవీ వినియోగిస్తున్న తేజస్ ట్విన్ సీట్ ట్రైనర్ వేరియంట్‌లో ప్రధాని నేడు విహరించారు. ఈ తేలికపాటి యుద్ధ విమానాన్ని తొలుత వాయుసేన కోసం హాల్ రూపొందించింది. ఆ తర్వాత గ్రౌండ్ మారిటైమ్ ఆపరేషన్స్ కోసం నావెల్ వేరియంట్‌ను కూడా పరీక్షిస్తున్నారు. జీఈ ఏరోస్పేస్‌కు చెందిన ఎఫ్ 414 ఇంజిన్లను హెచ్‌ఏఎల్‌తో కలిసి భారత్‌లో తయారు చేసేందుకు ఒప్పందం కుదిరింది. ఈ ఇంజిన్లను తేజస్ మార్క్-2 యుద్ధవిమానాల్లో అమర్చనున్నారు.

## విశాఖ ఫిషింగ్ హార్బర్ కేసులో ఇద్దరు అరెస్ట్.. సీపీ రవిశంకర్



విశాఖ : ఫిషింగ్ హర్బర్ బోట్ల అగ్నిప్రమాదం కేసు మిస్టరీ వీడింది. ఈ కేసులో వాసుపల్లి నాని, అతడి మామ సత్యంలను అరెస్ట్ చేసినట్లు విశాఖ సీపీ రవిశంకర్ అయ్యనార్ తెలిపారు. వాసుపల్లి నానితో పాటూ అతడి మామ సత్యంలు ప్రమాదానికి అసలు కారణమన్నారు. వాసుపల్లి నాని అక్కడ కుక్ కాగా.. సత్యం వాచ్ మెన్ గా పనిచేస్తుంటారన్నారు. ఈ నెల 19న సాయంత్రం 6 గంటలకు వీరిద్దరూ మద్యం తాగడానికి హార్బర్‌కు వచ్చారన్నారు. అల్లిపల్లి వేంకటేష్‌కు చెందిన 887 నంబర్ బోటులో మద్యం తాగి ఫిష్ ఫ్రై చేసుకుని పార్టీ చేసుకున్నారన్నారు. అనంతరం సిగరెట్ తాగి పక్కన ఉన్న 815 నంబర్ బోటుపై పడేసినట్లు సీపీ చెప్పారు. దీంతో మెల్లిగా మంటలు వలకు ఉన్న నైలాన్ తాడుకు అంటుకుని.. ఆ తర్వాతో ఆ బోటు ఇంజన్‌కు విస్తరించాయన్నారు.


## రెస్క్యూ ఆపరేషన్‌కు మళ్లీ అడ్డంకి

### క్రిస్మస్ పండుగ దాకా టన్నెల్‌లోనే బాధితులు..!



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని సిల్క్యారా టన్నెల్‌లో చిక్కుకున్న 41 మంది కూలీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. బాధితులను బయటికి తీసుకొచ్చేందుకు గత 13 రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ అపరేషన్‌కు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. ఇప్పటికే రక్షణ బృందాలు బాధితులను బయటికి తెచ్చేందుకు పలు రకాలుగా ప్రయత్నించి విఫలమయ్యాయి.మరో ప్రయత్నంగా సొరంగం పైనుంచి డ్రిల్ వేసి బాధితులను బయటికి తీసేందుకు యత్నించారు. కానీ, మధ్యలో గట్టి బండరాయి తగలడంతో ఆ ప్రయత్నం కూడా విఫలమైంది. ఇంకో ప్రయత్నంగా కూలిన శిథిలాల నుంచే సొరంగం లోపలికి డ్రిల్ వేసేందుకు యత్నించారు. కానీ, ఇవాళ డ్రిల్ మిషన్ బ్లేడ్‌లు సొరంగం శిథిలాల్లో ఇరుక్కుపోవడంతో ఆ ప్రయత్నం కూడా విఫలమైంది.కాగా, సొరంగానికి డ్రిల్ వేయడం సమస్య కాదని, అయితే దాని లోపల ఉన్న బాధితులకు ఎలాంటి హాని జరగకుండా బయటికి తీసుకురావడమే కష్టసాధ్యంగా మారిందని అంతర్జాతీయ టన్నెలింగ్ ఎక్స్‌పర్ట్ ఆర్నాల్డ్ డిక్స్ అన్నారు. మ్యాన్యువల్‌గా సొరంగాన్ని తవ్వడమే ఇక ఆఖరి మార్గమని ఆయన వ్యాఖ్యానించారు. అందుకు దాదాపు నెల రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నదని, క్రిస్మస్ పండుగ లోపల బాధితలను వారి ఇండ్లకు చేరుస్తామన్న నమ్మకం ఉన్నదని డిక్స్ చెప్పారు. ప్రస్తుతం 6 అంగుళాల పైపు ద్వారా బాధితులకు ఆహారం అందజేస్తున్నారు. దాని ద్వారానే బాధితులతో కుటుంబసభ్యులను మాట్లాడిస్తున్నారు. కాగా, ఈ నెల 12న కొండచరియలు విరిగిపడటంతో సిల్క్యారా టన్నెల్‌లో కొంత భాగం కూలింది. ఆ టన్నెల్‌లో పనిచేస్తున్న 41 మంది కూలీలు బయటికి వచ్చే మార్గం లేక అందులోనే చిక్కుకుపోయారు. అయితే బయటికి తీసుకొచ్చేందుకు నెల రోజుల సమయం పడుతుందని చెబుతుండటంతో బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తమవుతోంది.

## జపాన్ లో బర్డ్ ఫ్లూ



జపాన్ : అత్యంత వ్యాధికారక H5-రకం బర్డ్ ఫ్లూ యొక్క మొదటి కేసును జపాన్ లోని ఒక పౌల్ట్రీ ఫారమ్‌లో గుర్తించిందని పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ ఎన్.హెచ్.కె శనివారం వెల్లడించింది. సాగా ప్రిఫెక్చర్‌లోని స్థానిక ప్రభుత్వం పొలంలో సుమారు 40,000 పక్షులను చంపుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులను ఉటంకిస్తూ ఎన్.హెచ్.కె తెలిపింది. దీనిపై వ్యాఖ్యానించడానికి మంత్రిత్వ శాఖ అధికారులు అందుబాటులో లేరని పేర్కొంది. వైరస్ వ్యాప్తిని నిరోధించే చర్యల గురించి చర్చించడానికి ప్రధాన మంత్రి ఫుమియో కిషిడా సంబంధిత క్యాబినెట్ మంత్రులను సమావేశపరుస్తారని ఎన్.హెచ్.కె తెలిపింది. శుక్రవారం ఫామ్‌లో కొన్ని పౌల్ట్రీ పక్షులు చనిపోయినట్లు గుర్తించిన తరువాత నిర్వహించిన జన్యు పరీక్ష ఫలితంగా వైరస్ కనుగొనబడిందని నివేదిక తెలిపింది. ఇటీవలి సంవత్సరాలలో అత్యంత వ్యాధికారక ఏవియన్ ఇన్ఫ్లుఎంజా ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి, కోట్లాది పక్షులను చంపడానికి దారితీసింది. జపాన్‌లో గత సీజన్‌లో రికార్డు స్థాయిలో 17.7 మిలియన్ పౌల్ట్రీ పక్షులు చంపబడ్డాయని, దీనిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

స్నేహ మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

SNEHA MACS — INVESTORS AMONGST MEMBERS — SINCE 2008

PAY BACK TO SOCIETY — SNEHA CLUB — SINCE 2001

(Redd . No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

డిసెంబర్ 6న బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి జ్ఞాపకార్థం

SNEHA GROUP OF ORGANISATIONS — SNEHA CLUB — 23 YEARS CELEBRATIONS

మీ డిపాజిట్ పై 13% వడ్డీ ఇవ్వబడును.

ఈ సువర్ణావకాశం డిసెంబర్ 31 వరకు డిపాజిట్ చేసిన వారికి మాత్రమే

ఆంధ్రప్రదేశ్ - విశాఖపట్నం : 0891-2791205, 9246663046, 7660027696 చింతలపూడి : 7660027675

తెలంగాణ- హైదరాబాద్: 040-29299989,7660027682 పొన్నూరు: 9618444604

ఆంధ్రప్రదేశ్ డోర్ నెం. 50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్ , విశాఖపట్నం- 530016

తెలంగాణ: డోర్. నెం. 6-29-3, మూడవ అంతస్తు, దేలత్ ప్లాజా, లక్డికపూల్. హైదరాబాద్ -500004

E-mail:snehamacsltd@gmail.com

## సూర్యుడికి మరింత చేరువగా ఆదిత్య..

### జనవరి 7న ఎల్-1 పాయింట్‌లోకి..!




బెంగుళూరు: సూర్యుడిపై అధ్యయనం నిర్వహించేందుకు భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ తొలిసారిగా ఆదిత్య ఎల్-1 మిషన్ చేపట్టింది. ఆదిత్య ఎల్-1 త్వరలోనే లక్ష్యాన్ని చేరనున్నది. ఈ విషయాన్ని ఇస్రో చీఫ్ సోమ్‌నాథ్ వెల్లడించారు. ఆదిత్య సరైన మార్గంలోనే ప్రయాణిస్తోందని, సాఫీగా చివరి దశకు చేరుకుంటుందని భావిస్తున్నామన్నారు. జనవరి 77న ఆదిత్య ఎల్-1 తుది విన్యాసాన్ని చేపట్టి ఎల్-1 పాయింట్‌లోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఆదిత్య ఎల్-1ని ఇస్రో శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి సెప్టెంబర్ 2న విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే.ఈ అంతరిక్ష నౌక 125 రోజుల్లో దాదాపు 15లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యుడికి సమీపంలోని లాగ్రేంజియన్ పాయింట్‌ను చేరుకుంటుంది. ఇక్కడి నుంచి సూర్యుడిపై అధ్యయనం నిర్వహిస్తూ ఉంటుంది. ఆదిత్య-ఎల్1 సూర్యుడి లాగ్రేంజియన్ పాయింట్ నుంచి చిత్రాలను తీసి భూమికి పంపుతుంది. ఇక ఆదిత్య ఎల్-1 నౌక సూర్యుడు, భూమికి మధ్య ఉన్న ఎల్-1 పాయింట్ దగ్గరలోని 'హాలో ఆర్బిట్‌లో తిరుగుతుంది. ఇది భూమికి 15లక్షల కిలోమీటరల్ దూరంలో ఉంది.ఇక్కడి నుంచి సూర్యుడికి సంబంధించి ఒక్కో నిమిషానికి ఒక్కో ఫొటో చొప్పున రోజుకు 1440 ఫొటోలను తీసి ఇస్రోకు చేరవేస్తుంది. ఆదిత్య-ఎల్ 1 మొత్తం ఏడు పేలోడ్లను మూసుకెళ్లగా విజిబుల్ ఎమిషన్ లైన్ కొరోనాగ్రాఫ్‌తో పాటు సోలార్ అల్ట్రావయోలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్, ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్, ప్లాస్మా అనలైజర్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య, సోలార్‌లో ఎనర్జీ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, హైఎనర్జీ ఎల్-1 ఆర్బిటింగ్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, మాగ్నెటో మీటర్లు ఉన్నాయి. సౌర వాతావరణం, సౌర జ్వాలలు, కరోనల్ హీటింగ్, కరోనల్ మాస్ ఎజెక్షన్‌పై అధ్యయనం చేసేందుకు అవసరమైన డేటాను అందించనున్నాయి.

# న్యాయ వ్యవస్థపై పని ఒత్తిడి..

భారతదేశ రాజ్యాంగం అన్ని చట్టాలకు మూలాధారం. ఇదే రాజకీయ వ్యవస్థకు మౌలిక లక్షణాలను కట్టబెట్టింది. రాజ్యాంగంలో పొందుపరచిన ఎటువంటి చట్టం అయిన దేశంలో నివసించే ప్రతి పౌరునికి, ప్రతి ప్రాంతానికి వర్తిస్తుంది. ప్రభుత్వ అంగాలైన శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు రాజ్యాంగానికి కట్టుబడి ఉండాల్సిందే. రాజ్యాంగానికి సార్వభౌమాధికారం ప్రజలచే ఏర్పడింది. కావున న్యాయవ్యవస్థతో సహా, శాసన, కార్యనిర్వాహక శాఖలు ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిందే. ఈ మూడు భాగాలలో ఏ ఒక్కటి రాజ్యాంగం కంటే ఎక్కువ కాదు. దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా రాజ్యాంగ చట్టాలకు లోబడే ఉంటుంది. రాజ్యాంగ అధికారాలు ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు ఆపాదించటవైంది. కొన్ని రోజుల క్రితం ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రజాప్రతినిధులపై పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి సుప్రీంకోర్టు చొరవ తీసుకోవడం ఆహ్వానించదగిన విషయం. నేర చరిత కలిగిన నేతలపై పెండింగ్ కేసులు ప్రజాస్వామ్యానికి దెబ్బ అని రాష్ట్ర హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసింది. అన్ని రాష్ట్రాలలో ప్రజాప్రతినిధులపై పెండింగ్ కేసులు ఉన్నవి.. ఇవి ఇంకెన్నాళ్ళు జాప్యమవుతాయి. నేరచరిత కలిగిన వాళ్ళు ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉండేలా చేయడంలో చొరవ తీసుకోవడం చాలా అవసరం. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంగా పిలవబడే భారతదేశంలో ఎన్నికల కోలాహలం ప్రారంభమయ్యింది. 2024 లోక్ సభ ఎన్నికలకు ముందుగా జరుగుతున్న ఈ ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ సందర్భంలో ప్రజాప్రతినిధులపై పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి సుప్రీంకోర్టు చొరవ తీసుకోవడం మంచి పరిణామం. శాసన శాఖ చేసే చట్టాలు ప్రజలకు న్యాయం కల్పించలేని పరిస్థితుల్లో న్యాయ వ్యవస్థ తలుపులు తెరచుకుంటాయి. సాధరణంగా శాసన శాఖ చట్టాలను రూపొందిస్తే కార్యనిర్వాహక శాఖ వాటిని అమలు చేయాలి. ఆ చట్టాలు రాజ్యాంగానికి లోబడి ఉన్నాయో లేదో అని పరిశీలించేదే న్యాయశాఖ. మరీ అటువంటి చట్టాలతో న్యాయం జరగనప్పుడు న్యాయవ్యవస్థను ఆశ్రయించటం నేడు పరిపాటిగా మారింది. ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం(పిల్) పుణ్యమా అని న్యాయవ్యవస్థ ప్రజలకు మరింత చేరువయ్యింది. ఆధునిక ప్రజాస్వామ్య తరహా ప్రభుత్వ లక్షణాల్లో 'స్వతంత్ర న్యాయ వ్యవస్థ' చాలా ముఖ్యమైనది. భారతదేశ రాజ్యాంగ పౌర చట్టాల పరిరక్షణలో న్యాయవ్యవస్థ క్రియాశీల పాత్ర వహిస్తుంది. అయితే ఇవి ఇచ్చే తీర్పులని బట్టి ప్రభుత్వంలోని నాయకులు న్యాయవ్యవస్థ తన పరిధిని దాటిందని విమర్శిస్తే, మరికొందరు న్యాయవ్యవస్థను 'ప్రజాస్వామ్య సంరక్షకుడి'గా గుర్తించారు. ఇలా అన్ని విషయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న న్యాయవ్యవస్థ పెండింగ్ కేసులతో పని ఒత్తిడి బాగా పెరిగింది. దీనికోసం సుప్రీం కోర్టులో గరిష్ట న్యాయమూర్తుల నియామకం చేయడం శుభ పరిణామం. రాజ్యాంగ మరియు చట్టాల పరిరక్షణతో పాటు మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా సమన్యాయం కలిపించడానికి న్యాయవ్యవస్థకు 'సృజనాత్మకత', 'పూర్తి స్వతంత్రత' చాలా అవసరం. నిరంతరం శాసన శాఖ, కార్యనిర్వాహక శాఖల వైఫల్యం, అణగారిన వర్గాలకు సామాజిక న్యాయ పరిరక్షణ చేకూర్చేందుకు న్యాయవ్యవస్థ తనకు తాను పరిస్థితులకు అనుగుణంగా తీర్పులను ఇచ్చే ఆవశ్యకతను తెలియజేస్తుంది. దేశంలో లోక్‌పాల్, లోక్ అదాలత్, ట్రిబ్యునళ్ళు వంటి వ్యవస్థలను పూర్తిస్తాయిలో ఏర్పాటు చేసి పరిపాలన నాణ్యతలో న్యాయం చేకూరేలా కృషి చేయటంలో న్యాయ వ్యవస్థ తీరు ఇంకా మెరుగుపడుతుంది. రాజ్యాంగంలో 'న్యాయసమీక్ష' ప్రక్రియలో భాగంగా న్యాయవ్యవస్థ పరిమిత అధికారాలను మాత్రమే కలిగి ఉంది. అలా న్యాయ వ్యవస్థ దాని పరిధిలోనే ఉంటూ పూర్తి న్యాయం అందించాల్సి ఉంది. అంతేకాని ఈ పరిమిత అధికారాలను ఆసరాగా తీసుకొని పూర్తిగా రాజ్యాంగ సవరణ చేసే అధికారాలను విస్తృతపరచుకోజాలదు. అధికరణ 32, 141, 142 ప్రకారం న్యాయ వ్యవస్థ రాజ్యాంగాన్ని సమీక్షించే అధికారాన్ని విస్తరించుకోజాలదు. కాని శాసన, కార్యనిర్వాహక శాఖల వైఫల్యంతో న్యాయవ్యవస్థపై పని భారం పెరిగింది.

ప్రభుత్వ పాలసీ విధానాలపై కూడా న్యాయ వ్యవస్థ తీర్పులను ఇచ్చే అవకాశం ఏర్పడింది. చివరగా న్యాయవ్యవస్థలో కూడా కొన్ని లోటుపాట్లు, విమర్శలు ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో తన పరిధిని అతిక్రమించకుండా 'రాజ్యాంగ పరిరక్షణ' పాత్రను సమర్థవంతంగా పోషించటం వలన న్యాయవ్యవస్థపై రోజు రోజు ప్రజా విశ్వాసం పెరుగుతుందని చెప్పవచ్చు. న్యాయవ్యవస్థలో ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా సత్వర పరిష్కార తీర్పులను ఆశించటం భావ్యం కాదని ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి.

## ఉత్తమ ఆంధ్రగా ఉత్తరాంధ్ర

**మంత్రి అమర్ నాథ్**



విశాఖపట్నం:గత ప్రభుత్వ హయాంలో ఉత్తరాంధ్రను ఉత్తి ఆంధ్రగా మారిస్తే, జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా తీర్చిదిద్దుతున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ, విశాఖ నుంచి పాలన సాగించేందుకు వీలుగా కార్యాలయాలను తరలిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను ఉత్తరాంధ్ర ప్రజలు స్వాగతిస్తున్నారని, ఉత్తరాంధ్ర ప్రజల తరఫున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. జగన్మోహన్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయాన్ని చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ తదితర పొలిటికల్ టూరిస్టులు ఎందుకు భయపడుతున్నారని, ఎల్లో మీడియాలో తప్పుడు రాతలు ఎందుకు రాయిస్తున్నారని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో 50 రోజులు ఉన్నారని ఆంధ్రప్రదేశ్లో ఆయన అన్ని రోజులు ఉండటం అదే ప్రథమమని అన్నారు. 2014- 19 సమయంలో ఆయన ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా హైదరాబాదులోనే ఎక్కువ కాలం గడిపారని అటువంటి వ్యక్తికి ఆంధ్ర ప్రజలపై అభిమానం, రాష్ట్ర అభివృద్ధిపై మమకారం ఎలా ఉంటుందని అమర్నాథ్ సూటిగా ప్రశ్నించారు. కేవలం పొలిటికల్ టూరిస్ట్ గా ఆంధ్ర ప్రాంతానికి వచ్చి వెళ్ళిపోతున్న చంద్రబాబు తదితరులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలను తప్పుబట్టే అర్హత లేదని ఆయన అన్నారు. అమరావతిలో చంద్రబాబు గ్రాఫిక్స్ చూపించి ఆ ప్రాంత ప్రజలను నమ్మించి మోసం చేసి, ఇప్పుడు అక్కడి నుంచే పాలన సాగించాలని కోరుకుంటున్నారు తప్ప, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి గురించి చంద్రబాబు ఆలోచన చేయటం లేదని అమర్నాథ్ విమర్శించారు. విశాఖలో పరిపాలన రాజధాని వస్తే అమరావతిలో తనవి, తనవారి భూములు ధరలు ఎక్కడ తగ్గిపోతాయోనన్న భయంతో మీడియాలో విషపు రాతలు రాయిస్తున్నారని మంత్రి అమర్నాథ్ ఆరోపించారు.

## ప్రత్తిపాడు వైసీపీలో ప్రకంపనలు

**ఇద్దరు ఎంపీపీలతో సహా నలుగురు రాజీనామా!**



కాకినాడ, నవంబర్ 25: జిల్లాలోని ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసీపీకి షాక్ తగిలింది. ఇద్దరు ఎంపీపీలతో సహా నలుగురు వైసీపీకి రాజీనామాలు చేస్తున్నట్లుగా ప్రకటించారు. శనివారం వైఎస్సార్ పార్టీకి ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి), గంటిమళ్ళ రాజ్యలక్ష్మి, తూర్పు లక్ష్మీపురం సర్పంచ్ డాక్టర్ వీరంరెడ్డి సత్య నాగ భార్గవి, భద్రవరం ఎంపీటీసీ కొప్పుల బాబ్జీలు రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. తమ రాజీనామాలకు పత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ అవలంబిస్తున్న తీరే కారణమని వారు చెప్పారు. శనివారం కాకినాడలో ఉన్న ఓ హోటల్లో వారు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా బుజ్జి, రాజ్యలక్ష్మి, నాగ భార్గవి, బాబ్జీలు మాట్లాడుతూ ఎన్నో ఆశలతో వైకాపా ప్రభుత్వాన్నితో పాటు నియోజవర్గ ఎమ్మెల్యేగా పర్వతను గెలిపించుకున్నామని చెప్పారు. తాము ఎన్నికైన సుమారు మూడున్నర సంవత్సరకాలం నుంచి ఎమ్మెల్యే పర్వత వల్ల ఎన్నో అవమానాలు, వేధింపులకు గురవుతున్నామన్నారు. అయినా ఓర్చుకొని ఈ విషయాన్ని రీజనల్ కోఆర్డినేటర్ పీవీ మిథున్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు కురసాల కన్నబాబులకు తెలియజేసిన ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం వైకాపా పార్టీకి మాత్రమే రాజీనామా చేస్తున్నామని పదవులకు రాజీనామా చేసే విషయంలో తమ తమ అనుచరుల అభిప్రాయలు తీసుకొని నిర్ణయాన్ని ప్రకటిస్తామన్నారు. పార్టీ నిర్వహించిన సామాజిక బస్సు యాత్రకు పిలుపు ఎమ్మెల్యే పర్వత, పార్టీ నుండి గాని రాలేదన్నారు. ఇలా తమను దూరం పెట్టడంతో మనస్థాపానికి గురై రాజీనామా నిర్ణయాన్ని తీసుకున్నట్లు బుజ్జి, రాజ్యలక్ష్మి, నాగ భార్గవి, బాబ్జీలు తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గం అంతా ఎమ్మెల్యే తీరు వల్ల పార్టీలో ఉన్న నాయకులకు, కార్యకర్తలకు నష్టం వాటిల్లుతోందని అక్కడ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు భద్రత కరువైందన్నారు. పార్టీ మార్పు విషయంపై అడిగిన ప్రశ్న స్పందిస్తూ తాము సమావేశం ఏర్పాటు చేసుకొని నిర్ణయం ప్రకటిస్తామన్నారు. పోలీసుల ద్వారా ఎమ్మెల్యే పర్వత తమను బెదిరింపులతోను తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నట్లు బుజ్జి, రాజ్యలక్ష్మి, నాగ భార్గవి, బాబ్జీలు చెప్పారు.

## చైతన్య స్కూల్ బస్సు కు తప్పిన భారీ అగ్నిప్రమాదం

జగ్గయ్యపేట:జె.అన్నవరం, బలుసుపాడు తదితర గ్రామాల నుంచి చైతన్య స్కూల్ కి విద్యార్థులను తీసుకు వస్తున్న బస్సు లో మంటలు చేలరేగాయి. క్రిస్టియన్ పేట సమీపంలోకి రాగానే బస్సు నుంచి పొగలు రావటంగమనించిన డ్రైవర్, బస్సును పక్కకు నిలిపి వేసాడు. బస్సులో సుమారుగా 40 మంది పిల్లలను స్థానికులు హుటాహుటిన కిందకు దింపారు. ఇంజన్ లో వైర్లు షార్ట్ సర్క్యూట్, సీఎన్జీ గ్యాస్ లీక్ కావడంతోఅగ్ని ప్రమాదం సంభవించినదా! అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు నీళ్ల తెచ్చి పోసారు. జనసంచారం ఉండడంతో సురక్షితంగా విద్యార్థు క్షేమంగా బయటపడ్డారు. అదే ఊరు బయట జనసంచారం లేని ప్రదేశంలో అయితే ఏమై ఉండేదో నని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు స్థానిక మహిళలు.డ్రైవర్ మంటల నుండి పిల్లలను కాపాడే సమయంలో స్వల్పంగా చర్మం కాలింది.

## శ్రీవారి మెట్ల మార్గంలో గుండెపోటుతో డీఎస్పీ మృతి

తిరుపతి: ప్రధాని పర్యటన నేపథ్యంలో బందోబస్తుకు వచ్చిన ఇంటెలిజెన్స్ డీఎస్పీ కృపాకర్ (59) గుండెపోటుతో తిరుమల శ్రీవారి నడకదారిలో మృతి చెందారు. మెట్ల మార్గంలో 1,805 మెట్టు వద్ద గుండెపోటుకుగురైన కృపాకర్ ను ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందారు. ప్రధాని మోదీ పర్యటనకు సంబంధించి భద్రతా విధుల నిమిత్తం అయన తిరుమలకు వచ్చారు. కృపాకర్ కృపాకర్ స్వస్థలం విజయవాడసమీపంలోని పోరంకి. పోలీసులు ఘటనపై కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు.

## నెల్లూరు నగర కార్పొరేషన్ వద్ద ఉద్రిక్తత

నెల్లూరు :రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో తమకు ఇచ్చిన హామీ ప్రకారం తమ సమస్యలు పరిష్కరించి, తమని వెంటనే పర్మినెంట్ చేయాలి అంటూ నెల్లూరు నగర కార్పొరేషన్ ను నగర పారిశుధ్య,ఇతర కార్మికులు ముట్టడించారు. శనివారం జు నెల్లూరు నగర కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం జరుగుతుంది,ఈ సందర్భంగా నెల్లూరు నగర కార్పొరేషన్ లో 54 వార్డులకు గాను 54 వార్డులు వైసిపి పార్టీ గెలిచిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో కార్పొరేషన్ లో పనిచేసే కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులును,ఇతర కొన్ని విబాగా కార్మికులను రెగ్యులర్ చేస్తా మని హామీ ఇచ్చారని కానీ రాష్ట్రం లో ప్రభుత్వం ఏర్పడి 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ పారిశుధ్య కార్మికులు ను రెగ్యులర్ చేయలేదని కరోనా సమయం లో ప్రాణాలకు తెగించి ఫ్రంట్ లైన్ వారియర్స్ గా పని చేసిన కార్మికులకు ఇచ్చిన హామీ లు నెరవేర్చలేదని ఈ రోజు నెల్లూరు నగర కార్పొరేషన్ లో జరుగుతున్న కౌన్సిల్ సమావేశం లో పారిశుధ్య కార్మికులను రెగ్యులర్ చేసే విధంగా కౌన్సిల్ లో చర్యలు తీసుకోవాలని పారిశుధ్య కార్మికులు ఇతర విభాగం కార్మికులు సిపిఎం, సీపీఐ, సీఐటీయూ నాయకులతో కలిసి నెల్లూరు నగర కార్పొరేషన్ ను ముట్టడించేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకుని పోలీసు స్టేషన్ కు తరలించారు...

## వైసీపీ నేతల్లో... కొంప ముంచేది ఎవరు...?

విజయవాడ, నవంబర్ 25, :అమరావతి రాజధానిని దుంప నాశనం చేశారని ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలు భగ్గుమంటున్నాయి. ప్రకాశంలో విభేదాలు.. నెల్లూరులో ఫిరాయింపులు. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కరవు ఉపశమన చర్యలు తీసుకోలేదని ఉడుకుతున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో జనసేన ప్రభావంతో ఎన్ని సీట్లు గల్లంతు అవుతాయోనన్న ఆందోళన. విశాఖలో భూదందాలు, ఉక్కు ప్రైవేటీకరణపై ప్రజలు మండిపడుతున్నారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపకుండా అధికార వైసీపీ ప్రజల మద్దతు కూడగట్టడం కష్టమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇవేవీ ఎన్నికల్లో ప్రభావం చూపకుండా జనం ఆలోచనలను కట్టడి చేయడం సాధ్యపడుతుందా అనేది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వైసీపీ నేతల్లో ఈ అంశాలు గుబులు రేకెత్తిస్తున్నాయి. గత ఎన్నికలకు ముందు అమరావతిని రాజధానిగా చేసేందుకు నాడు ప్రతిపక్షనేతగా ఉన్న వైఎస్జగన్అంగీకరించారు. రాజధాని



ప్రాంతంలో నివాసం ఉండేందుకు సొంతిల్లు కూడా కట్టుకుంటున్నానని ప్రకటించారు. అధికారానికి వచ్చాక మూడు రాజధానుల పల్లవి ఎత్తుకున్నారు. హైకోర్టు అక్షింతలు వేసేసరికి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. రాజధాని పేరుతో ఒకేచోట లక్ష కోట్లు ఖర్చు చేయడం సాధ్యం కాదని ఇప్పుడు చెబుతున్నారు. దీంతో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ప్రజలు జగన్ సర్కారుపై భగ్గుమంటున్నారు. తాడికొండ, మంగళగిరి లాంటి నియోజక వర్గాల్లో నష్ట నివారణ కోసం పేదలకు ఇళ్లంటూ ఓ యాభై వేల కుటుంబాలను దరిచేర్చుకునేందుకు చేసిన ప్రయత్నం విఫలమైంది. ఈ జిల్లాల్లో విజయం సాధించడానికి ఏం చేయాలో అర్థంగాక అధికార పార్టీ నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సీఎం జగన్ బంధువుల మధ్య విభేదాలు తారస్థాయికి చేరాయి. ఈ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ముఖాలు మార్చి బరిలోకి దించినా గెలుస్తామనే ధీమా కనుచూపుమేర కనిపించడం లేదు. పక్కనే ఉన్న నెల్లూరు జిల్లాలో ఈపాటికే ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీని వీడారు. ఇక్కడా పరిస్థితులు ఆశాజనకంగా లేవు. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కరవుతో ప్రజలు అల్లాడుతున్నారు. దీంతో ఈ జిల్లాల్లో వైసీపీ నేతలను ఓటమి భయం వెంటాడుతోంది. ఉభయ గోదావరి జిల్లాల్లోనూ పరిస్థితులు అనుకూలంగా లేవు. టీడీపీ, జనసేన పొత్తు వల్ల ఎన్ని సిట్టింగ్స్థానాలు ఎగిరిపోతా యోనన్న బెంగ పట్టుకుంది. జనసేన ప్రభావాన్ని ఎలా ఎదుర్కోవాలనే దానిపై తర్జనభర్జన పడుతున్నారు. ప్రధానంగా పోలవరం ఎఫెక్టు తప్పదని అంచనా వేస్తున్నారు. విశాఖను రాజధానిగా చేస్తామని ఎన్ని సంకేతాలిస్తున్నా ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో ఆశించిన సానుకూలత వ్యక్తం కావడం లేదు. దీనికితోడు స్టీల్ప్లాంటు అమ్మకాన్ని అడ్డుకోలేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రశాంతతకు పేరుగాంచిన విశాఖ నగరం భూదందాలతో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని జనంలో ఆందోళన నెలకొంది. రానున్న ఎన్నికల్లో ఈ అంశాలన్నీ ప్రభావం చూపితే పరిస్థితి ఏంటని వైసీపీ నేతలు అంతర్మథనంలో కొట్టుమిట్టాడుతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికల్లో విజయం సాధించడానికి జగన్ ఏం చేస్తారనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది.

## మద్యం, ఇసుక, కరెంట్... ఇదే కామన్ అజెండా

గుంటూరు, నవంబర్ 25, :రానున్న ఎన్నికల్లో మద్యం, ఇసుక, కరెంటు చార్జీలే అజెండా అవుతాయా..? ప్రస్తుతం విపక్షాలన్నీ ఈ మూడు అంశాలపైనే దృష్టి సారిస్తున్నట్లు కనిపిస్తోంది. గత ఎన్నికల ముందు దశల వారీ మద్య నిషేధం అమలు చేస్తామని వైసీపీ హామీనిచ్చింది. అధికారానికి వచ్చాక ప్రభుత్వమే మద్యం వ్యాపారం మొదలు పెట్టింది. హామీని గాలికి వదిలేసింది. టీడీపీ హయాంలో ఉచితంగా లభించిన ఇసుక ఇప్పుడు మరింత ప్రియమైంది. భవన నిర్మాణ రంగం కుదేలైంది. ఇక నిరంతరం పెరుగుతున్న కరెంటు చార్జీలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. అందుకే ఈ మూడు అంశాలను ఎన్నికల్లో అజెండా చేసేందుకు ప్రతిపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. వీటిపై అధికార పార్టీ దీటుగా సమాధానం చెప్పగలదా! డిఫెన్స్‌లో పడుతుందా అనేది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. నాడు ప్రజా సంకల్పయాత్రలో వైసీపీ అధినేత వైఎస్జగన్దశలవారీ మద్య నిషేధం అమలు చేస్తామని హామీనిచ్చారు. పేద కుటుంబాలు గుల్లవుతుంది మద్యంతోనే అని చెప్పుకొచ్చారు. మహిళల తాళిబొట్లు తెంచుతున్న మద్యం మహమ్మారి అంతు చూస్తామన్నారు. మద్యాన్ని కేవలం స్టార్ హోటళ్లకే పరిమితం చేస్తామన్నారు. అధికారానికి వచ్చాక ప్రభుత్వమే మద్యం వ్యాపారానికి తెర లేపింది. ధరలు రెట్టింపు చేసింది. పేద, మధ్య తరగతి కుటుంబాలను మరింత ఛిద్రం చేసింది. ధరలు పెంచినా మద్యం తాగడం మానుకోరని ప్రభుత్వానికి తెలుసు. ప్రతి కుటుంబ ఖర్చులో మద్యం వాటా మరింతగా పెరిగింది. సగటు ప్రజల ఆదాయం పెరగకున్నా మద్యం ఖర్చు పెరగడంతో అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు కోకొల్లలని విపక్షాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఇటీవల మద్యం వ్యాపారంపై అనేక ప్రశ్నలు లేవనెత్తారు. మద్యం తాగేవారి సంఖ్య జాతీయ సగటు 18 శాతమైతే రాష్ట్రంలో 24 శాతం ఉన్నట్లు వెల్లడించారు. ఏటా బడ్జెట్లో మద్యం రాబడి అంచనా సుమారు రూ.20 వేల కోట్లు మాత్రమే చూపిస్తున్నారు. వాస్తవ లెక్కలు చూస్తే సుమారు రూ.50 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

నాలుగున్నరేళ్లలో సుమారు లక్ష కోట్లకు పైగా తాడేపల్లి ప్యాలెస్‌కు చేరినట్లు పురందేశ్వరి లెక్కలేసి చెప్పారు. నాణ్యత లేని చీప్లిక్కర్తాగి వేల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయినట్లు ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై సీబీఐ ద్వారా దర్యాప్తు చేయించాలని ఆమె కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు కూడా చేశారు. ఇసుకలోనూ ప్రభుత్వం ప్రజల జేబులు కొట్టేస్తున్నట్లు అన్ని ప్రతిపక్షాలు కోడై కూస్తున్నాయి. దొడ్డిదారిన అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ట్రాక్టరు ఇసుక సుమారు రూ. 6 వేల ధర పలుకుతోంది. అంత ఖర్చుతో నిర్మాణాలు చేపట్టలేక భవన నిర్మాణ రంగం కుప్పకూలింది. పనుల్లేక కార్మికులు వలసబాట పట్టాల్సి వస్తోంది. ఇసుక తవ్వకాలను నిలిపేయాలని సుప్రీం కోర్టు ఆదేశించినా రాష్ట్ర సర్కారు పట్టించుకోవడం లేదంటూ విపక్షాల నేతలు ప్రభుత్వాన్ని దునుమాడుతున్నారు. ఇవిచాలవన్నట్లు కరెంటు చార్జీలు ప్రతి నెలా మోతెక్కిస్తున్నాయి. తాము అధికారానికి వస్తే కరెంటు చార్జీలు తగ్గిస్తామన్న వైసీపీ హామీని అటకెక్కించింది. తగ్గించకపోగా భారీగా పెంచుకుంటూ వెళ్తోంది. ఈ మూడు అంశాలు ఎన్నికల్లో విపక్షాల అజెండా అయితే వైసీపీ ఎలా సమర్థించుకుంటుందనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. వీటిపై ప్రజలు దృష్టి పెట్టకుండా దారి మళ్లిస్తారా..? మరేం చేస్తారనే దానిపై విశ్లేషకులు సైతం కుస్తీ పడుతున్నారు.

## మరో 9 ప్రభుత్వ పాలిటెక్నిక్ లకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్బీఏ)

విజయవాడ :రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్బీఏ) సాధించాలన్న సాంకేతిక విద్యా శాఖ ప్రయత్నాలు సత్ఫలితాలని ఇస్తున్నాయని నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. శనివారం దీనికి సంబంధించిన వివరాలను అందిస్తూ ఇప్పటికే 9 పాలిటెక్నిక్ లలో 17 ప్రోగ్రామ్స్ కు ఎన్బీఏ దక్కగా, రాష్ట్రంలోని మరో తొమ్మిది ప్రభుత్వ పాలిటెక్నిక్ లు కొత్తగా ఎన్బీఏ గుర్తింపు పొందాయన్నారు. అన్ని పాలిటెక్నిక్ లు ఆదిశగా విజయం సాధించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని వివరించారు. మొత్తం 16 ప్రోగ్రామ్లలో తొమ్మిది పాలిటెక్నిక్ లకు నూతనంగా నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ నుండి గుర్తింపు లభించిందని సురేష్ కుమార్ వివరించారు. పాలిటెక్నిక్ విద్యను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాల మేరకు నిర్వహించాలన్న ప్రభుత్వ లక్ష్య సాధన దిశలో ముందడుగు వేస్తున్నామన్నారు. ప్రతి ఒక్క ప్రభుత్వ పాలిటెక్నిక్ ను ఉన్నత స్థాయి ప్రమాణాల మేరకు తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. ఫలితంగా శ్రీకాకుళం, విజయవాడ, కుప్పం, అనకాపల్లి, గన్నవరం, కళ్యాణ దుర్గం , అముదాలవలస, గుంటూరు, నంద్యాల, కలికిరి, పార్వతీపురం, రాజంపేట, కాకినాడ, ధర్మవరం, చంద్రగిరి, ఆత్మకూరు పాలిటెక్నిక్ లు వేర్వేరు బ్రాంచ్ లలో ఎన్బీఏ గుర్తింపును దక్కించుకున్నాయన్నారు. తొలిదశలో 41 ప్రభుత్వ పాలిటెక్నిక్ లకు ఎన్బీఏ కోసం ప్రయత్నించగా, ఇప్పటి వరకు 18 పాలిటెక్నిక్ లు ఎన్బీఏ గుర్తింపు పొందాయి. రాష్ట్రంలో మొత్తం 87 ప్రభుత్వ పాలిటెక్నిక్ లు ఉండగా మిగిలిన 46 పాలిటెక్నిక్ లలో 43 సంస్థలకు 2024-2025 విద్యా సంవత్సరంలో గుర్తింపు వచ్చేలా కార్యాచరణ అమలు చేస్తున్నామని సురేష్ కుమార్ స్పష్టం చేసారు. అయితే నూతనంగా మూడు పాలిటెక్నిక్ లు ప్రారంభించగా వీటికి మూడు సంవత్సరాల తరువాత ధరఖాస్తు చేయవలసి ఉంది. ఎన్బీఏ ప్రమాణాలకు అనుగుణంగా పాలిటెక్నిక్ లను తీర్చి దిద్దటంలో సాంకేతిక విద్యా శాఖ విశేష కృషి చేసింది. అక్రిడిటేషన్ ఆవశ్యకతను గుర్తిస్తూ అయా సంస్థలలో విప్లవాత్మకమైన మార్పులకు సాంకేతిక విద్యా శాఖ శ్రీకారం చుట్టింది. వృత్తిపరమైన విద్యా రంగంలో నాణ్యత, ఔచిత్యానికి హామీ ఇచ్చి, అత్యున్నత స్థాయి విశ్వసనీయతను నిర్ధారించడం ధ్యేయంగా అంతర్జాతీయ ప్రమాణాల అక్రిడిటింగ్ ఏజెన్సీగా భారత్ లో ఎన్బీఏ వ్యవహరిస్తోంది.

# ఆటో ప్రమాదాలపై నజర్..

విశాఖపట్టణం, నవంబర్ 25, :ఉదయాన్నే స్కూల్ కి వెళ్ళాలి. యూనిఫామ్ వేసుకుని పుస్తకాలు పట్టుకొని బయలుదేరాలి. కాస్త సమయం ఆలస్యమైతే స్కూల్లో గేట్లు మూసుకుపోతాయి. దీంతో హడావుడిగా వెళ్లాల్సిన పరిస్థితి..! ఈ నేపథ్యంలో కొంతమంది దగ్గరున్న పాఠశాలలకు టూవీలర్లపై, మరికొంత మంది నడుచుకుని వెళుతున్నారు. ఇంకొంతమంది బస్సులో బయలుదేరుతున్నారు. చాలామంది స్కూళ్లకు ఆటోల్లోనే వెళ్లాల్సిన పరిస్థితి. అక్కడే వస్తుంది అసలు సమస్య..! పరిమితికి మించి విద్యార్థులు.. వాటికి స్కూలు బ్యాగులు అదనం. కొన్ని ఆటోల్లో అయితే డ్రైవర్ పక్కన కూడా విద్యార్థులను కూర్చోబెట్టుకుని ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. విశాఖలో ఒకేరోజు జరిగిన రెండు వేర్వేరు స్కూలు ఆటో ప్రమాదాలతో.. నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఆ దృశ్యాలు చూసిన వారంతా గుండెలు పట్టుకున్నారు. అదృష్టవశాత్తు ప్రాణపాయం ఏది సంభవించనప్పటికీ.. ఆ ప్రమాద తీవ్రత చూసి అందరూ భీతిల్లిపోయారు. చకచకా బడికి వెళ్లాల్సిన విద్యార్థులు ఇలా ఆటో



ప్రమాదాల్లో చిక్కుకొని.. గాయాలతో నడిరోడ్డుపై ఆహాకారాలు చేస్తున్న ఘటనలు అందరినీ కలచివేశాయి. పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్లడం.. డ్రైవర్లు కంట్రోల్ చేయలేక యాక్సిడెంట్లు గురై విద్యార్థులు గాయాల పాలనట్టు పోలీసులుగుర్తించారు. ఈ ప్రమాదాలతో అధికారులు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. అయినా.. కొంతమంది ఆటో డ్రైవర్లలో ఆ మార్పు కనిపించలేదు. స్కూలు ఆటోల మాట సరే సరి.. కాలేజీ విద్యార్థులను కూడా పరిమితికి మించి ఎక్కించుకొని వెళ్తున్న సందర్భాలు వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఎంత ఘోర ప్రమాదాలు జరిగినా కొంతమందిలో మార్పు రానట్టు కనిపిస్తోంది. విశాఖలో స్కూల్ ఆటోలపై ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ ను విస్తృతం చేశారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రాజారత్నం ఆధ్వర్యంలో మద్దిలపాలెంలో గాజువాక, ఎన్ఏడీ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఆర్టీవోలు ఆర్సిహెచ్ శ్రీనివాస్, రామ్ కుమార్ ల ఆధ్వర్యంలో వారి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా నిఘా పెంచారు. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకొని వెళ్తున్న ఆటోలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా మరి కొంతమంది ఆటోలు నడుపుతున్నట్టు గుర్తించారు. ఎన్ఏడి ప్రాంతంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రుకుమునిషా, మధురపాలెంలో రాజారావు, మాధవి, గాజువాకలో హరిప్రసాద్ లలిత మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు విస్తృతంగా తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆటోలపై కేసులు నమోదు చేస్తున్నరు రవాణా శాఖ అధికారులు. ఒక్క రోజులోనే 35 వాహనాలపై కేసులో నమోదు చేసి.. 8 ఆటోలను సీజ్ చేశారు. విశాఖలో బుధవారం నాడు వేరే వేరే చోట్ల ప్రమాదానికి గురయ్యాయి రెండు స్కూలు ఆటోలు. ఓవర్ లోడింగ్ నిర్లక్ష్యం కారణంగా.. ఆటోలు కంట్రోల్ చేయలేక ప్రమాదాలకు కారణమయ్యాయి. భారీ ప్రమాదాలు జరిగినప్పటికీ కొంతమంది ఆటో డ్రైవర్లు, విద్యార్థుల పేరెంట్స్ లో కూడా మార్పు వచ్చినట్లు కనిపించడం లేదు. ఆర్టిఏ అధికారుల తనిఖీల్లో.. స్కూలు కాలేజీకి వెళ్తున్న విద్యార్థులను పరిమితికి మించి తీసుకెళ్తున్నట్టు గుర్తించారు. దీంతో విద్యార్థులను ఆటోలో నుంచి దింపి.. పేరెంట్స్ కు కాల్ చేసి కౌన్సిలింగ్ చేస్తున్నారు అధికారులు. స్కూలు కాలేజీలకు విద్యార్థులను తీసుకెళ్లే వాహనాలపై ఆర్టిఏ అధికారులు తనిఖీలు చేస్తున్నప్పటికీ ఎక్కడో ఓ చోట నిబంధనలను ఉల్లంఘిస్తూనే ఉన్నారు. నవంబర్ 1 నుంచి 63 కేసులు నమోదు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఆటోల్లో విద్యార్థులను ఆరుగురికి మించి తీసుకెళ్లరాదని సూచిస్తున్నారు ఆర్టిఏ అధికారులు. గతం నుంచి అవగాహన కల్పిస్తున్నప్పటికీ.. తాజా ప్రమాదం నేపథ్యంలో ఒక ప్రకటన జారీ చేశారు. ఆటోల్లో పరిమితికి మించి తీసుకెళ్లిన నిబంధనలో ఉల్లంఘించిన కేసులు తప్పవని హెచ్చరిస్తున్నారు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రాజారత్నం. స్కూలు కాలేజీలకు విద్యార్థులను తీసుకెళ్లే వాహనాలు పర్మిట్లను కచ్చితంగా కలిగి ఉండాలని, ఫిట్నెస్, ఇన్సూరెన్స్తో పాటు కచ్చితంగా డ్రైవర్ కు లైసెన్స్ ఉండాలని సూచించారు. పేరెంట్స్ కూడా పిల్లలకు వాహనాల్లో పాఠశాలలకు పంపే ముందు ఆలోచించుకొని జాగ్రత్తలు తీసుకొని నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నారు. విద్యా సంస్థలకు విద్యార్థులను తరలించే వాహనాల వివరాలు కచ్చితంగా విద్యాసంస్థల యాజమాన్యాల దగ్గర ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

## వైసీపీ గూటికి ముద్రగడ...!



కాకినాడ, నవంబర్ 25, :రాజకీయనేతగా కంటే కాపు ఉద్యమనేత గానే ముద్రగడ పద్మనాభం సుపరిచితం. 1978 నుంచి 1989 వరకు నాలుగు సార్లు ప్రత్తిపాడు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రెండుసార్లు మంత్రిగా కూడా చేసిన అనుభవం ఉంది. 1994లో తొలిసారిగా ఆయన ఓటమి చవిచూశారు. 1999, 2004 ఎన్నికల్లో కాకినాడ నుంచి ఎంపీగా పోటీ చేయగా.. ఒకసారి గెలిచి.. మరోసారి ఓడిపోయారు. 2009లో ప్రత్తిపాడు నుంచి కాంగ్రెస్ పార్టీ ఆఫర్ ఇచ్చినా.. తాను పిఠాపురం నుంచి పోటీ చేస్తానని ముద్రగడ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ కూడా ఓటమి ఎదురైంది. 2014 ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు పెద్దగా గుర్తించలేదు. దీంతో కాపు ఉద్యమాన్ని లేవనెత్తారు. టిడిపి ప్రభుత్వం పై గట్టిగానే పోరాటం చేశారు. ఈ క్రమంలో వైసీపీ గెలుపునకు పరోక్షంగా దోహదపడ్డారన్న టాక్ ముద్రగడపై ఉంది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముద్రగడ కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని ఉన్నఫలంగా నిలిపివేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ముద్రగడ వైసీపీలో చేరుతారని ఎప్పటికప్పుడు ప్రచారం జరిగింది. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. ఆయన తరచూ వైసిపి నేతలు కలుస్తుంటారు. కానీ వైసీపీలో చేరిక మాత్రం ఆలస్యం అవుతోంది. అయితే జనసేన పవన్ వెంట కాపులు టర్న్ అవుతున్న నేపథ్యంలో.. ముద్రగడను పార్టీలోకి తెచ్చిఆ నష్టాన్ని అధిగమించాలని జగన్ భావిస్తున్నారు. అందుకే ముద్రగడకు భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కొద్ది రోజుల్లో దీనిపై స్పష్టత రానుంది. వైసీపీలో చేరిక విషయంలో ముద్రగడ క్లారిటీ ఇవ్వనున్నారు. ఆ మధ్యన పవన్ వారాహి యాత్ర సమయంలో సవాళ్లు, ప్రతి సవాళ్లకు దిగిన సంగతి తెలిసిందే. తనపై పరోక్ష వ్యాఖ్యలు చేశారంటూ పవన్ పై ముద్రగడ ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే తనపై పిఠాపురం నుంచి పోటీ చేయాలని సవాల్ చేశారు. ఈ తరుణంలో పవన్ కూడా అదే స్థాయిలో స్పందించారు. ఒకవేళ పవన్ గాని పిఠాపురం నుంచి పోటీ చేస్తే వైసీపీ అభ్యర్థిగా ముద్రగడ బరిలో దిగనున్నారని ప్రచారం జరుగుతోంది. పవన్ పోటీ చేయకపోతే ముద్రగడ సైలెంట్ అవుతారని.. ఆయన కుమారుడు గిరిబాబు ప్రత్తిపాడు నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తారని టాక్ నడుస్తోంది. వచ్చే సంవత్సరం ఏపీ నుంచి ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాల్లో.. ఒకదానిని ముద్రగడకు కేటాయించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాజ్యసభ స్థానాలు విషయంలో కాపులకు ఇంతవరకు ప్రాతినిధ్యం దక్కలేదు. అందుకే ముద్రగడకు ఇచ్చి కాపులను కొంతవరకు ఉపశమనం కలిగించి తన వైపు తిప్పుకోవాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కొద్దిరోజులు వ్యవధిలోనే ముద్రగడ వైసీపీలో చేరిక విషయమై స్పష్టత రానుంది.

## ఎన్నికల సిబ్బంది ఎంపికపై ఈసీ దృష్టి




కడప, నవంబర్ 25, :తెలంగాణలో ఎన్నికలు ముగిసిన నాలుగునెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. వాటితో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. అందుకే ఏపీలోనూ ఎన్నికల సంఘం ఎన్నికల సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే ఓటర్ల జాబితా సవరణ చేస్తోంది. దీనిపై వచ్చే వివాదాల సంగతి పక్కన పెడితే ఎన్నికల సిబ్బంది ఎంపికపై ఈసీ దృష్టి పెట్టింది. అందులో భాగంగా ఎన్నికల నిర్వహణలో పాలు పంచుకునే ఉద్యోగుల వివరాలను ఈసీ కోరింది. జిల్లాల్లోని అన్నిశాఖల వివరాలు, కేటగిరీల వారీగా పంపాలని కోరారు. అన్నిశాఖల అధికారుల తో పాటు ఎన్నికల సంఘం ఆదేశాలతో విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయుల వివరాలు కేటగిరీలవారీగా సేకరించి పంపనున్నారు. ఏపీ ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ అంశంలో ఉపాధ్యాయుల్ని దూరం పెట్టాలని అనుకుంటోంది. అందు కోసం 2022 నవంబరు 29న విద్యా హక్కు చట్టంలోని నిబంధనలకు వైసీపీ ప్రభుత్వం సవరణలు చేసింది. టీచర్లకు బోధన, విద్యా సంబంధిత అంశాలు మినహా ఎలాంటి బోధనేతర పనులు అప్పగించకూడదంటూ అప్పట్లో జీవో జారీచేసింది. ఒకవేళ ఏవైనా తప్పనిసరి పరిస్థితులు ఏర్పడి అదనపు సిబ్బంది అవసరమైతే... అన్ని శాఖల ఉద్యోగులను వినియోగించిన అనంతరం అవసరమైతే మాత్రమే టీచర్ల సేవలు వాడుకోవాలని స్పష్టంచేసింది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఉపాధ్యాయులే ఎక్కువగా కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ఉంటారు. అందుకే ఈసీ ప్రత్యేకంగా ఈ విషయాన్నితన ఉత్తర్వుల్లో పేర్కొంది. 2024 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఉపాధ్యాయులను పీవోలుగా, ఏపీవోలుగా, ఇతర పోలింగ్ అధికారులుగా విధుల్లోకి తీసుకోవడంపై సంసిద్ధత జాబితాను సిద్ధం చేయాలంటూ ఎంఈవోలను కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆ వివరాలు క్యాడర్‌వైజ్‌గా డిసెంబరు 25లోపు జిల్లా ఎన్నికల అధికారికి పంపాలని జిల్లా ప్రజాపరిషత్, మున్సిపల్, మోడల్ స్కూల్, ఇతర పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు పంపారు. మరో వైపు కారణాలు ఏవైనా టీచర్లకు ఎన్నికల విధులు అప్పగించేందుకు ఏపీ ప్రభుత్వం వ్యతిరేకంగా ఉంది. అందుకే టీచర్లకు బదులుగా సచివాలయ సిబ్బందిని ఎన్నికలకు వినియోగించుకోవాలని ఈసీకి సూచించే అవకాశం ఉంది. అయితే నిబంధనల ప్రకారం.. బోధనేతర పనులు అప్పగించకూడదని ఏపీ ప్రభుత్వం చేసిన చట్టం ఏపీకే పరిమితం. ఎన్నికల సంఘానికి వర్తించదు. ఎన్నికల విధుల నుంచి ఎవరికైనా మినహాయింపు ఇవ్వాలంటే ఎన్నికల కమిషనే దానిపై నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల నుంచి ఎంత మంది ఉద్యోగులు అందుబాటులో ఉన్నారు....ఎంతమంది ఎన్నికల విధులకు అవసరం అనే అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఎవరికైనా మినహాయింపు ఇవ్వాలా వద్దా అనేది ఎన్నికల కమిషన్ నిర్ణయిస్తుంది. అంటే ఎన్నికల విధుల్లో ఎంత మంది సిబ్బంది అవసరం, ఏఏ క్యాడర్ ఉద్యోగులు అవసరం, ఏఏ క్యాడర్ ఉద్యోగులకు ఏఏ విధులు కేటాయించాలి వంటి అంశాల్లో కేంద్ర ఎన్నికల సంఘమే తుది నిర్ణయం. అందుకే ఖచ్చితంగా ప్రభుత్వం ఎన్నికల సంఘం వద్ద అభ్యంతరం వ్యక్తం చేస్తుందని భావిస్తున్నారు. మరో వైపు ఎన్నికలను మ్యానిప్యులేట్ చేయడానికే వాలంటీర్ల, సచివాలయ వ్యవస్థను ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకు వచ్చారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తిగా గందరగోళంగా మారడానికి వారే కారణం అంటున్నారు. సచివాలయ సిబ్బందిని బీఎల్‌వోలుగా నియమించారని .. వాలంటీర్ల సాయంతో వారు దొంగ ఓట్లు చేర్చడం... ఇతర ఓటర్లను తీసేయడం వంటివి చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ఏపీలో పోలింగ్ సిబ్బంది నియామకం కూడా వివాదాస్పదం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ అంశంపై సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ సంస్థ తరపున మాజీ స్టేట్ ఎలక్షన్ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలు చేశారు.

## వైరల్ అవుతున్న బాలసౌరి వీడియో



గుంటూరు, నవంబర్ 25, :ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ల దుస్థితి ఏ రేంజ్‌లో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అధ్వాన్నమైన రోడ్లతో ఏపీవాసులు నిత్యం నరకం చూస్తున్నారు. ఇక వర్షం పడిందంటే చాలు రోడ్ల సంగతి వర్ణనాతీతంగా మారిపోతోంది. రోడ్లు బాగుచేయాలని టీడీపీ, జనసేన ఎన్నో నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. అయితే, ఇప్పటికి ఏపీలో పలుచోట్ల రోడ్లు భయంకరంగానే ఉన్నాయి. ఏపీలోని రహదారులు అధ్వానంగా మారడంపై "గుడ్ మార్నింగ్ సీఎం సార్" పేరుతో జనసేన డిజిటల్ క్యాంపెన్ నిర్వహించింది. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. రాష్ట్రంలో చేతగాని పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారుతుందని విమర్శలు గుప్పించారు. గుడ్ మార్నింగ్ సీఎం సార్ అంటూ ఫ్లకార్డులు పట్టుకుని హల్ చల్ చేశారు. టీడీపీ కూడా గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది అనే నిరసన కార్యక్రమం నిర్వహిస్తోంది. రిసెంట్ గా సీఎం కేసీఆర్ సైతం ఏపీ రోడ్లపై విమర్శలు గుప్పించారు. ఏపీ, తెలంగాణలో జరిగిన అభివృద్ధిని పోలుస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో ప్రస్తుతం ఎలాంటి పరిస్థితులు ఉన్నాయి? డబుల్ రోడ్ వస్తే తెలంగాణ.. సింగిల్ రోడ్ వస్తే ఏపీ" అని చేసిన కామెంట్స్ తెగ వైరల్ అయ్యాయి. తాజాగా, ఏపీలోని రోడ్ల దుస్థితిపై అధికార పార్టీ, వైసీపీ ఎంపీ బాలసౌరి స్వయంగా వీడియో తీశారు. అంతేకాదు ఆ వీడియోను జగన్ కు పంపించి రోడ్డు వేయించాలని కోరారు. అయితే, కృష్ణా జిల్లా కోడూరు అవనిగడ్డ ఊరులో గత ఏడాది పర్యటించినప్పుడు స్వయంగా రూ. 35 కోట్లు ప్రకటించారు సీఎం జగన్. అయినా, ఇప్పటికి ఆ రోడ్ల పరిస్థితి మాత్రం అలానే కనిపిస్తోంది.

## కులగణన వాయిదా...

నెల్లూరు, నవంబర్ 25, :ఏపీలో వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కుల గణన ప్రక్రియను తాత్కలికంగా వాయిదా వేశారు. ఈ విషయాన్ని ?మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 27వ తేదీ నుండి కుల గణన ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించింది. ఇందు కోసం సన్నాహక శిబిరాలను కూడా పూర్తి చేశారు. పూర్తి స్థాయి కులగణనకు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 27 నుంచి వారం రోజుల్లో కులగణన చేయాలనుకున్నారు. కనీ ఇప్పుడు డిసెంబర్ 10వ తేదీ నుండి చేపట్టాలని నిర్ణయించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం కొనసాగుతోంది. దీంతో పాటుగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీంతో, కులగణన కార్యక్రమాన్ని డిసెంబర్ 10వ తేదీ వరకు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కులగణన సర్వేను వారం రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నిర్ణయాల్లో సవరణ చేసింది. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు కింద వేర్వేరు చోట్ల మూడు గ్రామ సచివాలయాలు, రెండు వార్డు సచివాలయాల పరిధిలో సర్వే నిర్వహించారు. ఈ నెల 27 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కసరత్తు పూర్తి చేసింది. డిసెంబర్ 3 నాటికి సర్వే పూర్తి చేయాలని భావించింది. కానీ, ఇప్పటికే ప్రారంభమైన కార్యక్రమాల్లో అవాంతరాలు రాకుండా తాజా నిర్ణయం తీసుకుంది. కులగణన వాలంటీర్లతో నిర్వహింప చేయాలని ప్రభుత్వంనిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేక యాప్ సిద్ధం చేశారు. కుల గణన సర్వే వివరాల నమోదుకు వాలంటీర్ల సెల్ ఫోన్ లో ప్రత్యేక యాప్ పొందుపరిచారు. సర్వే ప్రారంభం నుంచి ముగింపు వరకు వాలంటీరు ఒకే సెల్ ఫోన్ ను వినియోగించాలి. వివరాలు సేకరించేటప్పుడు గానీ, పూర్తి అయిన తరువాత గానీ, స్క్రీన్ షాట్ లేదా వీడియో రికార్డింగ్ చేసేందుకు వీలు లేకుండా యాప్ ను డిజైన్ చేసారు. సర్వేలో భాగంగా చిరునామా, కుటుంబ సభ్యుల సంఖ్య, వివాహ వివరాలు, కులం, ఉపకులం, మతం, రేషన్ కార్డు నంబర్, విద్యార్హత, ఇంటి వివరాలు, వంట గ్యా స్ తో పాటుగా ఉపాధికి సంబంధించిన వివరాలు సేకరించనున్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రభుత్వ తాజా ఆదేశాల మేరకు డిసెంబర్ 10వ తేదీ నుంచ కులగణన ప్రారంభం అవుతుంది. కులగణన ద్వారా బీసీ కులాలకు సంబంధించి ఒక స్పష్టత వస్తుందని ప్రభుత్వం చెబుతోంది. వృత్తులవారీగా సమగ్ర అధ్యయనం చేపట్టనుంది ఏపీ ప్రభుత్వం. దీంతో బీసీ సామాజిక వర్గాల వారీగా ఉన్న జనాభాపై స్పష్టత రానుంది. ఇలా వివరాలు తెలిస్తే.. పథకాలు అమలు చేయవచ్చని అంచనా వేస్తోంది.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 26, నవంబరు 2023

### సెంటిమెంట్ కరిగింది, ఓటు బ్యాంక్ తరిగింది!


తెలంగాణ ఉద్యమానికి, ఉద్యమకారులకు రాజకీయ శక్తిగా నిలిచి సహకరించిన టీఆర్ఎస్ అధికారం పొందిన మరుక్షణమే ప్రజల ఆకాంక్షలను విస్మరించింది. ఆ పార్టీ నాయకత్వం స్వీయ, వర్గ, ఆధిపత్య ప్రయోజనాలను అమలులో పెడుతున్న క్రమాన్ని మొదటినుంచి మేధావులు, ఉద్యమకారులు పసిగడుతూనే ఉన్నా తాత్కాలికంగా ఉపేక్షించారు. ఉద్యమ వ్యవస్థకు, టీఆర్ఎస్ పార్టీకి ఇక నుంచి ఎలాంటి సంబంధం లేదని తనది ఫక్తు రాజకీయ పార్టీగా రూపాంతరం చెందుతున్నదని ప్రమాణ స్వీకార ఉత్సవంలోనే చెప్పిన కేసీఆర్ ఉద్యమకారులను తీవ్ర నిరాశకు గురిచేసారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన టీడీపీ నాయకులకు ఎర్ర తివాచీలు పరిచి ఆహ్వానించి కీలక మంత్రి పదవులు, కాంట్రాక్టులు, కార్పొరేటు విద్య, వైద్య, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కట్టబెట్టారు. అప్పుడే తెలంగాణ వాదులైన ఉద్యమకారులను, మేధావులను ఆ పార్టీ దూరం చేసుకున్నది. కొద్దిమంది అవకాశవాదులైన మేధావులు మాత్రమే ఆ పార్టీతో అంటకాగుతూ అప్పుడప్పుడు చిలక పలుకులు పలుకుతున్నారు. 2018 ముందస్తు ఎన్నికలలో టీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని ఉద్యమకారులు వివిధ సామాజిక వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ మహాకూటమి తప్పిదాల వల్లనే టీఆర్ఎస్ రెండవసారి అధికారం పొందింది. మహాకూటమి అసంఘటిత నాయకత్వ లక్షణాలు తెలంగాణ ఓటర్లను విసిగించాయి. పరిస్థితులను గమనించిన టీఆర్ఎస్ ప్రజలను పోలీసు రెవెన్యూ అధికారుల అండదండలతో నియంత్రించి మభ్యపెట్టి ఓట్లు వేయించుకోగలిగింది. 2018లో అధికారం చిక్కించుకున్న ముఖ్యమంత్రిని యువకులు, ఉద్యమకారులు కేవలం నాలుగు నెలల కాల వ్యవధిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ఆత్మీయ బంధువు బోయినపల్లి వినోద్‌రావు, కూతురు కల్వకుంట్ల కవితను చిత్తుగా ఓడించడమే గాక కాంగ్రెస్ పార్టీకి మూడు, బీజేపీకు నాలుగు పార్లమెంటు స్థానాలు ఇచ్చి గుణపాఠం నేర్పారు. అయినప్పటికీ పాలక పక్షం విధానాలలో మార్పు రాలేదు. రెండవసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత కేసీఆర్‌తో పాటు, ఆయన కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీష్‌రావు, మరో సమీప బంధువు ఎర్రబెల్లి దయాకర్ రావుతో సహా నలుగురు మంత్రి పుంగవులు రాష్ట్ర క్యాబినెట్లో అత్యంత కీలక శాఖలు తీసుకోవడం బహుజన వర్గాలకు మింగుడు పడని మరో చేదు మాత్ర. అన్ని ప్రధాన శాఖలలో కీలకమైన పదవులు బంధు గణానికి అప్పగించడం వల్ల బహుజన వర్గాలు మరింత వివక్షతకు, అణిచివేతకు, అవమానానికి గురి అయినాయి. చట్టసభలలో మంత్రిమండలిలో బడ్జెట్ ద్వారా ఖర్చుపెట్టిన నిధులలో బహుజన వర్గాల ప్రాధాన్యతను తగ్గించి వారి అభివృద్ధికి మూలాధారాలైన విద్యా సంస్థలను ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేసినాడు. తొండ ముదిరి ఊసరవెల్లిగా మారినట్టు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి తెలంగాణ అస్తిత్వాన్ని విస్మరించడంతో ప్రజలలో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది. హుజూరాబాద్ ఉప ఎన్నిక పాలక పార్టీ పాపులారిటీ పతనానికి మరో నాంది పలికింది. ఉద్యమకారులతో పాటు బహుజన సామాజిక వర్గాల్లో కూడా కేసీఆర్ ఏకపక్ష నిర్ణయాలు, విధానాలు టీఆర్ఎస్ పట్ల వ్యతిరేకతను మరింత పెంచి పోషించాయి. తెలంగాణ ఏర్పడితే ఆంధ్ర ఉద్యోగులు వెళ్లిపోతారని, మూడు నుంచి నాలుగు లక్షల ఉద్యోగాలు వస్తాయని ఇంటికో ఉద్యోగాన్ని ఇస్తామని నమ్మబలికిన కేసీఆర్ అధికారం పొందినాక తన కుటుంబ సభ్యులకు, సామాజికవర్గంలోని కొద్దిమందికి మాత్రమే రాష్ట్ర పదవులను, సంపదను, వనరులను ధారాదత్తం చేశాడు. గత పదేళ్ళలో కనీసం ఒక్క లక్ష ఉద్యోగాలు కూడా నింపలేకపోయారు. దానితోపాటు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జరిగిన అనేక దుర్మార్గపు ఉదంతాలు, ప్రశ్నపత్రాల క్రయ విక్రయాలు, లీకేజీలు, నిజామాబాద్ పట్టణ కేంద్రంలో గ్రూప్ వన్ పరీక్షలకు సంబంధించిన అవకతవకలు లక్షలాదిమంది నిరుద్యోగ యువతను నిస్పృహకు గురి చేశాయి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వాకం వల్ల అనేకమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అయినా ముఖ్యమంత్రి మనస్సు చలించలేదుబీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌ను ఇతర సభ్యులను భర్తరఫ్ చేయలేదు. కమిషన్‌లో జరిగిన అవకతవకలను దర్యాప్తు చేయడానికి నియమించిన సిట్ వ్యవస్థ కాలయాపన చేస్తున్నది గాని నెలలు గడిచినా నివేదికను ఇవ్వలేకపోయింది. ఎన్నికైన ప్రజాప్రతినిధులలో అనేకమంది ప్రజాకంటకులుగా మారి పేద మధ్యతరగతి వ్యవసాయదారుల భూములకు, పట్టణ ప్రాంత కమర్షియల్ భూములకు ఎసరు పెడుతున్నారు. అవినీతి అధికారుల అండదండలతో ప్రజా ప్రతినిధులు సాధారణ, మధ్య, క్రింది స్థాయి కుటుంబాలను వివిధ రకాల వేధింపులకు గురి చేశారు. అనేక నియోజకవర్గాల్లో ప్రభుత్వ భూములను, అసైన్డ్ భూములను, అటవీ భూములను అధికార నాయకులే స్వంతం చేసుకుని ఒక్కొక్కరు వందలాది ఎకరాలకు యజమానులైనారు. సంపద కొల్లగొట్టిన ఇలాంటి వ్యక్తులకే ప్రస్తుత ఎన్నికలలో తిరిగి టిక్కెట్లు అంటగట్టి వారిని గెలిపించండని ప్రజల ముందు నిలబెట్టారు. ప్రస్తుతం టిక్కెట్లు పొందిన శాసనసభ్యులలో కనీసం 50శాతం సభ్యులు మరీ బరి తెగించిన అక్రమార్కులని బాధిత ప్రజలు ఆవేదన పడుతున్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల లబ్ధిదారుల నుంచి పెద్ద మొత్తంలో కమీషన్లు వసూలు చేశారని స్వయానా ముఖ్యమంత్రి తెలంగాణ భవన్ సాక్ష్యంగా ప్రకటించి కూడా తిరిగి అదే వ్యక్తులకు టిక్కెట్లు ఇస్తే ప్రజలు ఎలా అంగీకరిస్తారు? ప్రచారానికి వెళుతున్న అనేకమంది అభ్యర్థులను ప్రజలు నిలదీస్తున్నారు, గ్రామాలకు రాకూడదని బహిష్కరిస్తున్నారు. టక్కు టమారా గోకర్ణ గజకర్ణ విద్యలతో ఇంతకాలం ప్రజలను మభ్యపెడుతూ, ఓటర్లను కొనుగోలు చేస్తూ అధికారాన్ని పొందిన నాయకునికి ప్రస్తుత ఎన్నికల ప్రక్రియలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. చివరికి పాలక పక్షానికి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు కూడా మార్పు కోరుకుంటున్నారు. కల్వకుంట్ల వారి పాలనలో బాధితులు, తాడితులు, అవమానితులు, ఆశలు అడియాశలైన ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. ఇక అంతిమంగా ఓట్ల కొనుగోలుతో పాటు అవినీతి అధికారుల, అక్రమార్కుల సహకారాలతో తిరిగి అధికారాన్ని పొందటమే ఒక చివరి అస్త్రంగా పాలకులు భావిస్తూ ఉండవచ్చు. ఏదేమైనా ప్రభుత్వ వ్యతిరేకత ఉప్పెనలాగా ముంచుకొస్తున్నది. సునామీ వచ్చినప్పుడు తాటిచెట్టే కాదు మర్రిచెట్టు చింతచెట్టు కూడా కూలిపోతాయి. డిసెంబర్ మూడవ తేదీన తెలంగాణ ప్రజల ఆగ్రహజ్వాలలకు బీఆర్ఎస్ దిగ్గజాలైన వివాదాస్పద మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తలవంచక తప్పదు.

## సభ్యతగల సమాజాన్ని ఛిద్రం చేస్తున్న డీప్ ఫేక్

డీప్‌ఫేక్‌లు ("డీప్ లెర్నింగ్" మరియు "ఫేక్") అనేవి ఒక వ్యక్తి యొక్క పోలికను మరొకరితో నమ్మదగిన విధంగా భర్తీ చేయడానికి డిజిటల్‌గా మార్చబడ్డాయి. డీప్‌ఫేక్‌లు లోతైన ఉత్పాదక పద్ధతుల ద్వారా ముఖ రూపాన్ని మార్చడం, నకిలీ కంటెంట్‌ను సృష్టించే చర్య కొత్తది కానప్పటికీ, డీప్‌ఫేక్‌లు మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నుండి శక్తివంతమైన సాంకేతికతలను ప్రభావితం చేస్తాయి, తద్వారా దృశ్య, ఆడియో కంటెంట్‌ను సులభంగా మోసగించవచ్చు. డీప్‌ఫేక్‌లను రూపొందించడానికి ఉపయోగించే ప్రధాన మెషిన్ లెర్నింగ్ పద్ధతులు లోతైన అభ్యాసంపై ఆధారపడి ఉంటాయి, ఆటోఎన్‌కోడర్‌లు, ఉత్పాదక వ్యతిరేక నెట్‌వర్క్‌లు వంటి ఉత్పాదక నాడీ నెట్‌వర్క్ ఆర్కిటెక్చర్‌లకు శిక్షణ ఇస్తాయి. ప్రతిగా ఇమేజ్ ఫోరెన్సిక్స్ రంగం తారుమారు చేయబడిన చిత్రాలను గుర్తించే పద్ధతులను అభివృద్ధి చేస్తుంది. పిల్లల లైంగిక వేధింపుల మెటీరియల్, సెలబ్రిటీల అశ్లీల వీడియోలు, రివెంజ్ పోర్న్, ఫేక్ న్యూస్, బూటకపు మాటలు, బెదిరింపులు ఆర్థిక మోసాలను రూపొందించడంలో డీప్‌ఫేక్‌లు దృష్టిని ఆకర్షించాయి. డీప్‌ఫేక్‌ల ద్వారా తప్పుడు సమాచారం ద్వేషపూరిత ప్రసంగం వ్యాప్తి చెందడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థల యొక్క ప్రధాన విధులు నిబంధనలను అణగదొక్కే అవకాశం ఉంది, వ్యక్తులను ప్రభావితం చేసే నిర్ణయాలలో పాల్గొనడం, సామూహిక ఎజెండాలను నిర్ణయించడం రాజకీయ సంకల్పాన్ని తెలియజేసే నిర్ణయం తీసుకోవడం ద్వారా జోక్యం చేసుకోవడం.

డీప్‌ఫేక్ అంటే ఏమిటి?

బరాక్ ఒబామా డొనాల్డ్ ట్రంప్‌ను "డిప్‌షిట్" అని పిలవడం లేదా "బిలియన్ల కొద్దీ ప్రజల దొంగిలించబడిన డేటాపై పూర్తి నియంత్రణ" ఉందని మార్క్ జుకర్‌బర్గ్ గొప్పగా చెప్పుకోవడం, గేమ్ ఆఫ్ థ్రోన్స్‌కు దుర్భరమైన ముగింపు కోసం జోన్ స్నో కదిలే క్షమాపణలను చూశారా? ఈ సంఘటనలు చూసిఉంటే మీరు డీప్‌ఫేక్‌ని చూశారు. ఫోటోషాపింగ్‌కి 21వ శతాబ్దపు సమాధానం, డీప్‌ఫేక్‌లు నకిలీ సంఘటనల చిత్రాలను రూపొందించడానికి డీప్ లెర్నింగ్ అనే కృత్రిమ మేధస్సును ఉపయోగిస్తాయి, అందుకే డీప్‌ఫేక్ అని పేరు వచ్చింది. రాజకీయ నాయకుడి నోటిలో కొత్త పదాలు పెట్టాలనుకుంటున్నారా, మీకు ఇష్టమైన సినిమాలో నటించాలనుకుంటున్నారా లేదా ప్రో లాగా డ్యాన్స్ చేయాలనుకుంటున్నారా?



డీప్‌ఫేక్ మీకు ఉపయోగపడుతుంది. డీప్ట్రేస్ సంస్థ సెప్టెంబరు 2019లో ఆన్‌లైన్‌లో 15,000 డీప్‌ఫేక్ వీడియోలను కనుగొంది, ఇది తొమ్మిది నెలల్లో దాదాపు రెట్టింపు అయింది. 96% అశ్లీలమైనవి 99% మంది మహిళా ప్రముఖుల నుండి పోర్న్ స్టార్‌ల వరకు మ్యాప్ చేసిన ముఖాలు. నైపుణ్యం లేని వ్యక్తులు కొన్ని ఫోటోలతో డీప్‌ఫేక్‌లను రూపొందించడానికి కొత్త టెక్నిక్‌లు అనుమతిస్తాయి కాబట్టి, ఫేక్ వీడియోలు సెలబ్రిటీ ప్రపంచం దాటి పోర్న్‌కు ఆజ్యం పోసే అవకాశం ఉంది. మహిళలకు వ్యతిరేకంగా అసభ్యకరంగా డీప్ ఫేక్ ఉంటున్నది." పోర్న్‌కు మించి స్పూఫ్, సెటైర్ మరియు అల్లర్లు పుష్కలంగా ఉన్నాయి. డీప్‌ఫేక్ టెక్నాలజీ మొదటి నుండి నమ్మదగిన కానీ పూర్తిగా కల్పిత ఫోటోలను సృష్టించగలదు. ఉనికిలో లేని బ్లూమ్‌బెర్గ్ జర్నలిస్ట్, "మైసీ కిన్స్లీ", లింక్డ్ఇన్ ట్విటర్‌లో ప్రొఫైల్‌ను కలిగి ఉన్నాడు, బహుశా డీప్‌ఫేక్ కావచ్చు. మరొక లింక్డ్ఇన్ నకిలీ, "కేటీ జోన్స్", సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో పనిచేస్తున్నట్లు పేర్కొంది, అయితే ఇది విదేశీ గూఢచర్యం కోసం సృష్టించబడిన డీప్‌ఫేక్ అని భావిస్తున్నారు. పబ్లిక్ వ్యక్తుల "వాయిస్ స్కిన్‌లు" లేదా "వాయిస్ క్లోన్‌లు" సృష్టించడానికి ఆడియోను డీప్‌ఫేక్ చేయవచ్చు. గత మార్చిలో, జర్మన్ సీఈఓ స్వరాన్ని అనుకరిస్తూ మోసగాడు ఫోన్ చేయడంతో ఒక జర్మన్ ఇంధన సంస్థ యొక్క యుకే అనుబంధ సంస్థ చీఫ్ దాదాపు 200,000ని హంగేరియన్ బ్యాంక్ ఖాతాలోకి చెల్లించాడు. కంపెనీ యొక్క బీమా సంస్థలు వాయిస్ డీప్‌ఫేక్ అని నమ్ముతారు, అయితే సాక్ష్యం అస్పష్టంగా ఉంది. ఇలాంటి స్కామ్‌లు రికార్డ్ చేసిన వాట్సాప్ వాయిస్ మెసేజ్‌లను ఉపయోగించినట్లు నివేదించబడింది. యూనివర్శిటీ పరిశోధకులు, స్పెషల్ ఎఫెక్ట్స్ స్టూడియోలు చాలా కాలంగా వీడియో ఇమేజ్ మానిప్యులేషన్‌తో సాధ్యమయ్యే సరిహద్దులను తెచ్చాయి. అయితే 2017లో అదే పేరుతో ఉన్న రెడ్డిట్ యూజర్ డాక్టరేటెడ్ పోర్న్ క్లిప్‌లను సైట్‌లో పోస్ట్ చేయుడంతో డీప్‌ఫేక్‌లు పుట్టుకొచ్చాయి. ఈ వీడియోలు సెలబ్రిటీల ముఖాలను – గాల్ గడోట్, టేలర్ స్విఫ్ట్, స్కార్లెట్ జాన్సన్ ఇతరుల ముఖాలను అశ్లీల ప్రదర్శనకారులకు మార్చాయి. విద్యా పారిశ్రామిక పరిశోధ కుల నుండి ఔత్సాహిక ఔత్సాహికులు, విజువల్ ఎఫెక్ట్స్ స్టూడియోలు మరియు పోర్న్ నిర్మాతల వరకు అందరూ. ప్రభుత్వాలు కూడా తమ ఆన్‌లైన్ వ్యూహాలలో భాగంగా తీవ్రవాద సమూహాలను అప్రతిష్టపాలు చేయడానికి లేదా అంతరాయం కలిగించడానికి లేదా లక్ష్యంగా చేసుకున్న వ్యక్తులతో సంబంధాలు ఏర్పరచుకోవడానికి సాంకేతికతను ఉపయోగించుకోవచ్చు. విద్యా పారిశ్రామిక పరిశోధకుల నుండి ఔత్సాహికులు, విజువల్ ఎఫెక్ట్స్ స్టూడియో, పోర్న్ నిర్మాతల వరకు అందరూ. ప్రభుత్వాలు కూడా తమ ఆన్‌లైన్ వ్యూహాలలో భాగంగా తీవ్రవాద సమూహాలను అప్రతిష్టపాలు చేయడానికి లేదా అంతరాయం కలిగించడానికి లేదా లక్ష్యంగా చేసుకున్న వ్యక్తులతో సంబంధాలు ఏర్పరచుకోవడానికి సాంకేతికతను ఉపయోగించుకోవచ్చు. ఫేస్-స్వాప్ వీడియో చేయడానికి ఇది కొన్ని దశలను తీసుకుంటుంది. ఎన్‌కోడర్ అని పిలువబడే ఏఐ అల్గారిథమ్ ద్వారా ఇద్దరు వ్యక్తుల యొక్క వేలకొద్దీ ఫేస్ షాట్‌లను చేస్తారు. ఎన్‌కోడర్ రెండు ముఖాల మధ్య సారూప్యతలను కనుగొంది మరియు నేర్చుకుంటుంది మరియు ప్రక్రియలో ఉన్న చిత్రాలను కుదించడం ద్వారా వారి భాగస్వామ్య సాధారణ లక్షణాలకు వాటిని తగ్గిస్తుంది. డీకోడర్ అని పిలువబడే రెండవ ఏఐ అల్గోరిథం కంప్రెస్ చేయబడిన చిత్రం నుండి ముఖాలను పునరుద్ధరించడానికి బోధించబడుతుంది. ముఖాలు భిన్నంగా ఉన్నందున, మొదటి వ్యక్తి ముఖాన్ని రికవర్ చేయడానికి ఒక డీకోడర్‌కి మరియు రెండవ వ్యక్తి ముఖాన్ని పునరుద్ధరించడానికి మరొక డీకోడర్‌కు శిక్షణ ఇస్తారు. ఫేస్ స్వాప్ చేయడానికి, చిత్రాలను "తప్పు" డీకోడర్‌లోకి ఫీడ్ చేస్తారు. డీప్‌ఫేక్ కంటెంట్ సమస్యను పరిష్కరించడంలో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు చురుకుగా ఉండటం యొక్క ప్రాముఖ్యతను మంత్రి వైష్ణవ్ నొక్కిచెప్పారు. అటువంటి కంటెంట్ వ్యాప్తి వలన కలిగే నష్టాన్ని నివారించడానికి వేగవంతమైన సమర్థవంతమైన డీప్‌ఫేక్ టెక్నాలజీ వల్ల కలిగే హాని గురించి పెరుగుతున్న అవగాహనను ప్రతి పౌరుడికి తెలియజేయాలి. తప్పుడు సమాచారం పరంగా మాత్రమే కాకుండా సమాజం ప్రజాస్వామ్య సంస్థలపై నమ్మకంపై కూడా దాని ప్రభావం ఉంటుంది.

**డా. యం. సురేష్ బాబు**

## భారత్ ఓటమి నన్నేమీ బాధ పెట్టలేదు

భారత్ ఓటమి నన్నేమీ బాధ పెట్టలేదు! అతి జాతీయవాదమే క్రికెట్‌ను నాశనం చేస్తోంది క్రికెట్ వ్యామోహంతో నిండిపోయిన సమాజానికి చెందిన వ్యక్తిని కాను నేను. వాస్తవానికి, నాకు ప్రత్యేకించి క్రికెట్ అంటే ఇష్టమేమీ లేదని చెప్పగానే నా స్నేహితులు, దగ్గరి బంధువులు నా వంక చాలా విచిత్రంగా, ఆశ్చర్యంగా చూస్తారు. ఒక రకంగా చిరాకుగా కూడా చూస్తారు. చాలా అరుదుగా నేను ఆ క్రికెట్‌ను చూస్తాను. అత్యంత లాభదాయకమైన, మార్కెట్ ఆధారిత పరిశ్రమ స్థాయికి క్రికెట్ క్రీడను కుదించివేయడం నాకు అసహ్యంగా అనిపిస్తుంది. మన 'స్టార్' క్రికెటర్లపై కేంద్రీకృతమైన పురాణాలు, వారి ఆకర్షణీయమైన జీవన శైలి, వారి 'వ్యవహారాలు' లేదా కార్పొరేట్–బాలీవుడ్ సంబంధాలతో వారికి గల సాన్నిహిత్యం ఇవన్నీ నన్ను ఆకర్షించవు. పైగా, క్రికెట్‌ను ఒక రకమైన యుద్ధంగా, అంతర్జాతీయ మ్యాచ్‌లో విజయాన్ని సర్జికల్ దాడులతో సరిపోల్చేంత 'జాతీయవాది'గా నేను ఇంకా మారలేదు. ఆదివారం, బయటి వ్యక్తి తరచుగా ఎదుర్కొనే ఒంటరితనం యొక్క తీవ్రత ఎలా వుంటుందో నేను అనుభవించాను. ప్రపంచ కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా, భారత్‌ను ఓడించింది. అయినా, నేనేమీ గుండెలవిసేలా ఏడవలేదు. నా హృదయం కల్లోలం కాలేదు. నేను గాయపడేంతగా నాలో 'జాతీయవాద' అహం (ఇగో) లేదు. బదులుగా, ఆ ఓటమిని నేను చాలా లైట్‌గా తీసుకున్నాను. బాగా నిద్రపోయాను కూడా. అయితే, అసలే ప్రపంచ కప్ ఫైనల్‌లో ఓడిపోయి, దేశ ప్రజలందరూ సామూహికంగా విచారం వ్యక్తం చేస్తూ వున్న తరుణంలో, 'జాతి'గా పిలిచే కొత్త దేవుడిని ఆరాధించడానికి క్రికెట్‌ను ఒక తాంత్రిక పూజ స్థాయికి కుదించిపారేసిన వారితో నా భావాలను పంచుకోవడం అంత సులభమేమీ కాదని నాకు తెలుసు. ఎలాంటి ప్రేమ, అభిమానాలు చూపని నా తీరును, విలువ ఇవ్వని నా తటస్థ వైఖరిని వారు అసహ్యించుకోవచ్చు కూడా. నా జాతీయవాద ప్రామాణికాలను కూడా వారు శంకించవచ్చు, అయినప్పటికీ, క్రికెట్ వ్యామోహాలతో నిండిపోయిన సమాజంలో నేనొక బయటి వ్యక్తిగా బతకడం అంత సులభమేమీ కాదు. ఇంత ఒంటరితనం వున్నప్పటికీ, ఇలా క్రికెట్‌కు బయటివాడుగా వుండడం కూడా కొంత లాభదాయకమే. ఎలా అంటే, మన స్టార్ క్రికెటర్లు (నిరంతరంగా ఏదో ఒక ఉత్పత్తికి బ్రాండ్ అంబాసిడర్లుగా వుండే వారు వివిధ బ్రాండ్లకు చెందిన ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసేలా చూసేందుకు, వాటిని నమ్మించేందుకు ప్రయత్నిస్తూ వుంటారు) నన్ను హిప్నటైజ్ చేయడానికి అనుమతించను. క్రికెట్ పేరుతో జరుగుతున్న దాన్నంతా నేను తీవ్రంగా, పదునుగా విమర్శించగలను. ఇది వారి దేశాభిమానం కాదు, దానికి బదులుగా, వారి హావభావాల్లో, ప్రాక్టీస్‌ల్లో 'నగదు చెల్లింపు' మ్యాజిక్‌ను చూడగలను. మనుషుల్లో స్వార్థాన్ని తప్ప మంచిని చూడని వ్యక్తి(సినిక్)ని అంటూ మీరు నన్ను నిందించినా సరే, ఈ తరహా క్రికెట్ ముఖ్యంగా వ్యాపారం తప్ప మరొకటి కాదన్న విషయాన్ని అయితే నేను మరిచిపోను. ఉదాహరణకు చూసినట్లైతే మనవంటి దారిద్ర్యంతో బాధపడే దేశంలో విరాట్ కోహ్లి ఐపిఎల్ కెరీర్ ద్వారా ఇప్పటికే రూ. 126 కోట్లు సంపాదించాడు. ఐపిఎల్ 2023 వేలానికి సంబంధించి రోహిత్ శర్మ మార్కెట్ విలువ రూ. 16 కోట్లు! పైగా ఇండియా ఛేంజ్ ఫోరమ్ ఇచ్చిన ఒక నివేదిక ప్రకారం, ఎన్ని నియంత్రణా ఆంక్షలున్నప్పటికీ భారత్‌లో క్రికెట్ బెట్టింగ్, గాంబ్లింగ్ మార్కెట్ గణనీయమైన రీతిలో అభివృద్ధి చెందింది. 2023 చివరి నాటికి ఈ మార్కెట్ విలువ 200 కోట్ల అమెరికన్ డాలర్లు వుంటుందని అంచనా వేయబడింది. టీనేజర్లు, విద్యార్థి, యువత సహా 34 కోట్ల మందికి పైగా భారతీయులు ఈ క్రికెట్ బెట్టింగ్‌లో పాల్గొనడం మంచి విషయమో కాదో నిర్ణయించాల్సింది మనమే. వాస్తవానికి, ఈ క్రికెట్ స్టార్లందరూ నిస్వార్థులైన దేశాభిమానులని, మన దేశానికి బేషరతుగా సేవ చేస్తున్నారని చిత్రీకరించడం తెలివితక్కువతనమే కాగలదు. ప్రపంచ కప్ రన్నరప్‌గా భారత బృందానికి దాదాపు రూ. 16 కోట్ల నగదు బహుమతి అంతర్జాతీయ క్రికెట్ మండలి నుండి వస్తుందనే విషయం మరిచిపోరాదు. మీరు, నేను మన 'రక్షకుడు'గా విలువనిచ్చే, కార్గిల్‌లో విధులు నిర్వర్తిస్తున్న సైనిక జవాను వేతనం స్కేలుతో దీన్ని పోల్చి చూడండి. అలాగే, క్రికెట్ ప్రపంచానికి బయటి వ్యక్తిగా, పురుష జాతి ఇగోను పెంచేందుకు ఒక వ్యూహంగా క్రికెట్‌ను ఉపయోగించే రాజకీయాలను కూడా నేను చూడగలను. భారత్, పాకిస్తాన్ మధ్య క్రికెట్ మ్యాచ్‌ను ఒక యుద్ధం స్థాయికి కుదించే విషపూరితమైన టెలివిజన్ వార్తా చానెళ్ళు వుండడాన్ని మనం చూస్తున్నాం. ఇందులో ఇమిడి వున్న వికారం గురించి ఆలోచించండి. ఈ క్రికెట్ యుద్ధంలో 'జై శ్రీరామ్' అంటూ పెద్ద పెట్టున నినదించడమే మన ఆయుధంగా మారినట్లైతే, మన సమిష్టి క్షీణతను, మన క్రూరమైన ప్రవృత్తులను, ఆత్మవిశ్వాసం లేని మతాన్ని, ఆటను ఆటగా చూడలేని మన నిస్సహాయతను అది వెల్లడిస్తుంది. పాకిస్తానీ క్రికెటర్ సృజనాత్మక నైపుణ్యాలను ప్రశంసించడం ఈ రోజుల్లో ఇబ్బందికరంగా మారిందంటే మనల్ని జాతి వ్యతిరేకిగా ముద్ర వేస్తారేమోననే భయం వుండడమే కారణమా? అటువంటపుడు, భారత్, పాకిస్తాన్‌లు క్రికెట్ ఆడుతున్నపుడు, అతిగా జాతీయ భావాలు చెలరేగడమే అన్ని రకాల మానసిక, సాంస్కృతిక దురాక్రమణలకు కారణమవుతోందంటే ఆశ్చర్యపోనక్కరలేదు. బహుశా, ఈ తరహా క్రికెట్ జాతీయవాదం పట్ల నాకు గల అసౌకర్యమే




నన్ను కాపాడి వుంటుంది. ఆస్ట్రేలియా భారత్‌ను ఓడించింది. ఈ ఓటమి నన్ను బాధ పెట్టకుండా, వినయానికి సంబంధించిన అతి ముఖ్యమైన పాఠాన్ని నాకు నేర్పింది. అద్భుతమైన నరేంద్ర మోడీ స్టేడియం, ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, వేలాదిమంది అభిమానులు వుండడం, అన్ని రకాల పూజలు, యజ్ఞాలు జరగడం ఇవన్నీ వున్నా, భారత్ విజయాన్ని సాధించలేకపోయింది. ఈ ఓటమి మనకు ఇవ్వాలనుకుంటున్న సందేశం అర్థమేమిటో గ్రహించడానికి మనం సిద్ధంగా వున్నామా? ప్రతీదీ అశాశ్వతమేనని ఇది మనకు బోధించింది. నీ విజయం గానీ ఓటమి గానీ ఏదీ శాశ్వతం కాదు. ఈనాడు మీరు హీరో, రేపు మీరు జీరోకు పడిపోవచ్చు! అందువల్లే, ఈ ఓటమిని మనం అత్యంత హుందాగా స్వీకరించాలి, ఆమోదించాలి. అంతేగానీ మాస్ హిస్టీరియాతో లేదా సమిష్టి అవమానంతో కాదు. అలాగే, మన 'ఇగో', అది జాతీయవాదం పేరుతో పవిత్రం చేయబడినా కూడా ఒక భ్రమే. క్రికెట్‌ను సర్జికల్ దాడి స్థాయికి తగ్గించాలనుకుంటున్న యోధులందరికీ బహుశా, ఈ ఓటమి ఒక సందేశాన్ని ఇస్తోంది. వారందరినీ హుందాగా వ్యవహరించమని కోరుతోంది. ఆటను ఆటగానే చూడాలంటోంది. సమరశీల జాతీయవాదమనే అద్దాలు వారు చూసే తీరును ఎలా వక్రీకరిస్తున్నాయో అర్థమవుతోంది. అంతర్జాతీయ సంఘీభావం, ఏకత్వమనే భావనను సెలబ్రేట్ చేసుకోవాలని చెబుతోంది.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన దినపత్రికలో ప్రచురించబడును

## రాజకీయ కక్షతో చంద్రబాబుపై అక్రమ కేసులు



భీమవరం, నవంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని భీమవరం పట్టణంలోని 5 వార్డు నరసయ్య అగ్రహారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక మహిళలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు, నియోజకవర్గ ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబుపై జగన్ ప్రభుత్వం తప్పుడు కేసులతో జైలులో ఉంచి ఎన్నికలలో లబ్ది పొందాలని అకోవడం అవివేకమన్నారు. ప్రతిపక్ష నేతగా జగన్ తాను అధికారంలోకి వస్తే మద్యం నిషేధం చేస్తానని అధికారం చేపట్టాక తానే మద్యం షాపులను తెరిచి నాసిరకం మద్యాన్ని అధిక ధరలతో అమ్ముతూ ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని రానున్న ఎన్నికలలో జగన్ ఓటమి భయంతో చంద్రబాబును ఎటువంటి ఆధారాలు లేని మద్యం కేసునమోదు చేయడం రాజకీయ కక్ష సాధింపని అన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో చంద్రబాబు మహాశక్తి మహిళా పథకాల పట్ల ఆకర్షితులైన స్థానిక మహిళలు సి. హెచ్. ఏ. రత్నం, దేవి పార్వతి, గంధం రాధ, సదరం నాగేశ్వరరావు, గంధం రేఖ, వరలక్ష్మిలను తోట సీతారామలక్ష్మి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు క్లస్టర్ ఇంచార్జ్ పాలా శ్రీరామదాస్ యూనిట్ ఇంచార్జ్ మరపట్ల శ్యాంబాబు మత్సపట్ల సూర్యనారాయణరాజు వేమవరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## క్రీస్తు మార్గం అనుసరణీయం..



చీరాల, నవంబర్ 25, ప్రజాపాలన : క్రీస్తు మార్గం అనుసరణీయమని, వైసిపి పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జి, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు లు అన్నారు. చీరాల దండుబాట రోడ్డు నందు, చీరాల టౌన్, రూరల్ పాస్టర్స్ ఇవాంజలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, రత్నరాజు బెతేస్థ ప్రేయర్ హాల్ ఆవరణలో, పాస్టర్ అలెక్స్ అధ్యక్షతన, సెమీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ కొండ్రు బాబ్జీ, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ యం.డి.డాక్టర్ తాడివలస దేవరాజు, మార్పు బాబు, లూథర్ శాస్త్రి ముఖ్య అతిథులుగా పాల్గొని, పాస్టర్లకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కొండ్రు బాబ్జి, డాక్టర్ తాడివ లస దేవరాజు లు మాట్లాడుతూ, దైవ సేవకులకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయం చేస్తూ ప్రేమ, క్షమించే గుణాలు కలిగి, క్రీస్తు మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. పేదలకు, పాస్టర్లకు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎల్లవేళలా, అతి తక్కువ ఖర్చుతో వైద్య సహాయాన్ని అందిస్తుందని డాక్టర్ తాడివలసదేవరాజు తెలిపారు. కార్యక్రమంలో చీరాల పట్టణ, గ్రామీణ పాస్టర్ల అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు రత్నరాజు, డానియల్, యేసుదాసు, వసంతరావు, సోలమన్ రాజు, చిట్టి బాబు, రవి, ఇసాక్, వెంకట్రావు, ప్రభుదాను, జోషవ్, రాజు, రామారావు, వైసీపీ నాయకులు మార్పుబాబు, పులిపాటి భూషణం, తలకాయల సుధీర్, తెల్లరంబాబు, కప్పల సాయి, గొల్లపల్లి అనిల్, రత్నబాబు, ప్రదీప్, చీరాలప్రాంత పాస్టర్లు, దైవ సేవకులు పాల్గొన్నారు.

## నూజివీడులో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయం ప్రారంభం



నూజివీడు, నవంబర్ 25, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఏఏపి) నియోజకవర్గ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మణి నాయుడు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆర్ కె పట్టెం, ఏలూరు జిల్లా కన్వీనర్ సురేష్ బాబు, నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల సౌజన్య శేఖర్ లు మాట్లాడుతూ విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన ఆప్ కు ఓటు వేసి రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరారు. ఢిల్లీలో అవినీతి రహిత పరిపాలన అందించిన ఘనత సీఎం కేజ్రీవాల్ కు దక్కుతుందన్నారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ పరిపాలన పట్ల ప్రపంచం దృష్టి సారించిందని సోదాహరణంగా వివరించారు. నియోజకవర్గంలో ప్రతి సమస్యను ఆప్ కార్యాలయానికి తెలియచేయవచ్చునని, ప్రజల సమస్యల పట్ల ఆప్ అన్నివేళలా అండగా ఉండి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పేదలకు కూరగాయలను పంపిణీ చేశారు.

## రాష్ట్రఅభివృద్ధి ముఖ్యమంత్రి జగన్, చీరాల అభివృద్ధి కరణంవారితోనే సాధ్యం

**వైసిపి జెసిఎస్ పట్టణఇంచార్జ్ దాసరి రామకృష్ణప్రసాద్**



చీరాల, నవంబర్ 25, ప్రజాపాలన : రాష్ట్రఅభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని, అలాగే చీరాల నియోజకవర్గ అభివృద్ధి కరణం వారితోనే సాధ్యమని, జెసిఎస్ పట్టణఇంచార్జి దానరి రామకృష్ణ ప్రసాద్ అన్నారు. చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు కరణంబలరామ కృష్ణమూర్తి, చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ ల ఆదేశాల మేరకు, చీరాల మునిసిపల్ పరిధి క్లస్టర్-2 థామస్ పేట సచివాలయం పరిధిలో నిర్వహించిన, ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తొలుత సంక్షేమ పథకాల ఫ్లెక్సీని, పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెసిఎస్ పట్టణ ఇంచార్జ్ దాసరి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని, కాబో యే ఎమ్మెల్యే కరణం వెంకటేష్ బాబు, బలరామ్ మార్గదర్శకత్వంలో, చీరాలను మరింత అభివృద్ధి చేస్తారన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, జేసీఎస్ పట్టణ ఇంచార్జీ దాసరి రామకృష్ణ, చుక్కా నాగలక్ష్మీ, గోలి స్వాతి, మించాల సాంబశివరావు, వాసిమల్ల వాసు, మామిడాల సుబ్బారావు, చిలుకోటి శ్రీనివాసరావు, గోలి రవి, బుజ్జి, మున్సిపల్ డి.ఇ.ఏసయ్య, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, మెప్మా సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి'


**పుస్తకాన్ని ఆవిష్కరించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి.): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో 'బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర,బుద్దా వెంకన్న,డా??చదలవాడ అరవింద బాబు ఇతర టీడీపీ నేతలు పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ,టీడీపీ హయాంలో బీసీల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. జిల్లాల్లో బీసీ భవన్ లు నిర్మించామని చెప్పారు. భవిష్యత్తులోనూ టీడీపీ బీసీలకు ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం పదవుల్లో బీసీలు ఉన్నప్పటికీ ఒక సామాజిక వర్గానిదే అసలైన అధికారం అని అచ్చెన్నాయుడు విమర్శించారు. కోర్టు వద్దని చెప్పినా కూడా వినకుండా సలహాదారులను నియమిస్తున్నారని ఆరోపించారు. సలహాదారుల్లో బీసీలు ఎంత మంది ఉన్నారు? అని ప్రశ్నించారు. సలహాదారులుగా బీసీలు పనికిరారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం పట్ల బీసీలు భ్రమలు వీడాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

## సంక్షేమానికి చిరునామా.., ముఖ్యమంత్రి జగనన్న పాలన

**వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యులు పులి వెంకటేశ్వర్లు**



వేటపాలెం, నవంబర్ 25, ప్రజాపాలన : సంక్షేమానికి చిరునామా ముఖ్యమంత్రి జగనన్నపాలన అని, వైసీపీ ప్రభుత్వంలో ప్రజలందరూ సంక్షే మ పథకాలు పొందుతూ, ఆనందంగా ఉన్నారని, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యులు పులి వెంకటేశ్వర్లు అన్నారు. చీరాల నియోజక వర్గ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు ల ఆదేశాల మేరకు, వేటపాలెం మండలం అక్కాయపాలెం సచివాలయం పరిధిలో, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ కి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. తొలుత వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మా నమ్మకం నువ్వే జగన్ ఫ్లెక్సీని, పార్టీ జెండాను ఆవిష్కరించి, కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నేతాజీ, ఈఓఆర్డి శ్రీ లక్ష్మీ, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల ఇన్చార్జ్ లేళ్ల శ్రీధర్, మండల మహిళా అధ్యక్షు రాలు సీతామహాలక్ష్మి, మాజీ సర్పంచ్ జంగిలి రామారావు, పిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి, కంచి సాంబిరెడ్డి, ఖాదర్, దంత హనుమంతు, పృధ్వి చం ద్ర మోహన్, ఆవుల అశోక్, ఆవుల కొండలు, సున్నపు సుబ్బారావు, పులి శ్రీనివాసరావు, పులి హరికృష్ణ, పూరిమెట్ల వెంకటేశ్వర్లు, కొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, గవిని వెంకట్రావు, ఆతిన వెంకట్రావు, విజయ్, కర్ర వెంకటేశ్వర్లు, హౌలీ, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసార థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే బలరామ్



చీరాల, నవంబర్ 25, ప్రజాపాలన : అభివృద్ధిపనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, పనులను వేగవంతంచేసి త్వరితగతిన పూర్తి చేయాల ని, చీరాల శాననసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. చీరాల మునిసిపల్ పరిధి లోని, ఊటుకూరి వారి వీధి నందు జరుగుతున్న సీ.సీ రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులను, పట్టణంలో మసీద్ సెంటర్, ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ ఆవరణలో జిమ్, పార్క్ ,తదితర పలుచోట్ల జరుగుతున్న అభివృద్ధి పనులను, చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పరిశీలించారు. అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు, మాఘం మురళి, మునిసిపల్ డి.ఇ.ఏసయ్య, ఏ.ఇ.కట్టా రవి, మునిసిపల్ సిబ్బంది, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నిజాయితీ, నిబద్దతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

కావలెను
స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted frominncome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్: 9133312134

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

# ముస్లింలకు అన్యాయం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం



పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి.): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు పథకాలు అందకుండా అన్యాయం చేస్తుందని జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు అమీర్ ఆలీ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శనివారం జిల్లా ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు అమీర్ అలీ విలేకరుల సమావే నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్ అలీ మాట్లాడుతూ గుంటూరులో రేపు జరగబోయే ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశంకు పల్నాడు జిల్లాలో ఉన్న టీడీపీ ముస్లిం, మైనార్టీలు సోదరులు అందరూ వెలాదిగా పాల్గొనాలనీ పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీలకు జరుగుతున్న అన్యాయం పై ప్రధాన చర్చ జరిపి, రాబోయే ఎన్నికలకి ముస్లిం మైనారిటీలను సన్నద్ధం చేస్తాం అన్నారు. తెలుగుదేశం హయాంలో ముస్లింలకు అన్ని రకాలుగా న్యాయం జరిగిందనీ, ముస్లింలకు న్యాయం జరగాలంటే మరోసారి టీడీపీని గెలిపించుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు అన్ని రకాలుగా అన్యాయం జరిగిందనీ, ఎన్నో మాయ మాటలు చెప్పి జగన్ అధికారంలోకి వచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లింలకు వచ్చే అన్ని పథకాలను రద్దు చేశారనీ, ప్రస్తుతం ఇచ్చే పథకాలు కూడా ఏమాత్రం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలలో ఎన్నో అబద్ధాలు ఉంటున్నాయనీ, ఒక కంకణం కట్టుకుని మరీ ముస్లిం మైనారిటీలకు జగన్ అన్యాయం చేస్తున్నారన్నారు. ముస్లింలను ఇంత దారుణంగా మోసం చేసిన ఏకైక సీఎం జగన్ మాత్రమేనని అన్నారు. టీడీపీ హయాంలో ఇస్తున్న పథకాల ఫోటోలు చూపించి వైసీపీ నేతలు డప్పు కొట్టుకుంటున్నారనీ విమర్శించారు. ఈ కార్యక్రమంలోలి రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధిలు మన్నాన్ షరీఫ్, షేక్ మిరావలి, మైనారిటీ నాయకులు మొహమ్మద్ రఫీ, మాబు, సైదావలి, బడే బాబు, ఖలీల్, నాగుర్, భాషా, బుల్లెట్ భాషా తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమం




నరసాపురం, నవంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి).: పట్టణంలోని బిజిబిఎస్ ఉమెన్స్ కళాశాల, గౌతమీ జూనియర్ కళాశాలలలో శనివారం 18 సంవత్సరాలు నిండిన విద్యార్థినీ విద్యార్థులకు ఓటు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ఎం ఫాజిల్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వర రావు పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క విలువను వివరించారు. ఓటు హక్కు నమోదు చేసుకోవలసిన మాధ్యమాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ప్రసాద్, టౌన్ ప్లానింగ్ అధికారి వి. శేషగిరి, బిఎల్వోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గుండెపోటుతో మృతి



నూజివీడు, నవంబర్ 25, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు ట్రిపుల్ ఐటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ శుక్రవారం అర్ధరాత్రి వేళ గుండెపోటుతో మృతి చెందిన సంఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. నూజివీడు క్యాంపస్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ దిల్ కుష్(34) అర్ధరాత్రి వేళ గుండెపోటుతో మృతి చెందినట్లు సహోద్యోగులు, సిబ్బంది తెలియచేస్తున్నారు. ఈ సంఘటన విద్యార్థులలో, క్యాంపస్ ఉద్యోగులలో విషాదాన్ని నింపింది. ఆర్జీయూకేటీ ఛాన్సలర్డాక్టర్ కే సి రెడ్డి సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## అజయ్ మిశ్రా టోనీ ని మంత్రి వర్గం నుండి తొలగించాలని డిమాండ్



ముసునూరు, నవంబర్ 25, ప్రజాపాలన ప్రతినిధి: ముసునూరు మండలం గుళ్ళపూడి గ్రామంలో మండల కిసాన్ మహాసభ అధ్యక్షులు పామర్తి రామారావు అధ్యక్షతన కిసాన్ మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్మాట్లాడుతూ లఖింపురిఖేరి ఘటన బాధ్యుడైన అజయ్ మిశ్రా టోనీ ని మంత్రివర్గం నుంచి తొలగించాలి డిమాండ్ చేశారు. మోడీ తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని లఖింపురి ఖేరిలో నలుగురు మరణానికి కారకుడైన అజయ్ మిశ్రా టోనీ ని మంత్రి వర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ధర్నాలు చేపట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా విజయవాడలో జింఖానా గ్రౌండ్ లో 27, 28 తేదీలలో మహా ధర్నా చేపట్టినట్లు హరినాథ్ తెలిపారు. కార్మిక చట్టాలను సవరిస్తూ నాలుగు కోడ్ లుగా సవరించిన కార్మిక హక్కులు హరిస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ విధానాన్ని నిరసిస్తూ కార్మికులు, కర్షకులు సంయుక్తంగా మోడీ హటావో దేశ్ బచావో నినాదం ఇచ్చినట్లు హరినాథ్ తెలిపారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు ప్రకారం రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని, నూతన విద్యుత్ చట్టం 2022 రద్దు చేయాలని కోరారు. కేరళ తరహాలో రైతు రుణ ఉపశమన చట్టం చేయాలని హరినాథ్ డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నాలో రైతులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ టీయూ నాయకులు వేముల బక్కయ్య, ఆముదాల చినబాబు, వేముల చంటి, బిలుగుది బాబురావు, పామర్తి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, బాలికలు పై హింస లేని రాష్ట్రం గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలి: విముక్తి డిమాండ్




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 25: రోజు రోజుకూ సమాజం లో మహిళలు, బాలికలపై పెరుగుతున్న దాడులు, హింసపై ప్రతి ఒక్కరిలోనూ అవగాహనను కల్పించడం ద్వారా వారు బయటకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి రిపోర్ట్ చేసే విధంగా మహిళలు, బాలికలను చైతన్య పరచవలసిన అవసరం మహిళా సంఘాలు మరియు ప్రభుత్వం పై ఉందని అక్రమ రవాణా భాదిత మహిళల ఫోరం విముక్తి రాష్ట్ర అధ్యక్షురాలు ఏం.అపూర్వ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినం సందర్భంగా స్థానిక రాజరాజేశ్వరి పేట లో విముక్తి మరియు హెల్ప్ సంస్థలు సంయుక్తంగా భాదిత మహిళలు తో అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అపూర్వ మాట్లాడుతూ కాలం ఎంత మారుతున్నా స్త్రీ,పురుషుల మధ్య అసమానతలు కొనసాగుతునే ఉన్నాయి. ముఖ్యంగా అక్రమ రవాణా మరియు వ్యాపార లైంగిక దోపిడీ కి గురైన మహిళపై హింస అనేది చాలా దారుణంగా జరుగుతూ ఉందని అన్నారు. మహిళలపై హింస అనేది మానవ హక్కుల ఉల్లంఘన క్రిందికి వస్తుంది అని అంటూ ఇది చట్టాల లో మహిళల పట్ల ఉన్న వివక్షకు ఉదాహరణ అని అన్నారు. విముక్తి రాష్ట్ర కార్యదర్శి పుష్పవతి మాట్లాడుతూ మహిళలపై హింస అనేది ప్రపంచ మహమ్మారి గా కొనసాగుతోందని, దీనికి నివారణ చర్యలు వెంటనే ప్రభుత్వాలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. అలాగే హింస లేని ప్రపంచాన్ని సృష్టించడం కూడా అంతే అవసరం. విముక్తి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బాజీ వలి మాట్లాడుతూ కుటుంబ పరువు, ప్రతిష్టలు, సమాజంలో చిన్న చూపు చెడ్డ పేరు వస్తుందనే భయం తోను మరియు తమ పిల్లల భవిష్యత్ లాంటివి అడ్డు వస్తాయని మహిళలు పిర్యాదు ఇవ్వడానికి ముందుకు రావడం లేదని అంటూ వీటిని లెక్కచేయకుండా మహిళలు ముందుకు అడుగు వేసినాడు మాత్రమే స్త్రీ తనకు జరిగిన అన్యాయానికి తగిన న్యాయం పొందగలుగుతుందిని, అలాగే అందుకు బాధ్యులైన మగవాడికి తగిన శిక్ష పడేలా చేయగలం అని అన్నారు. ఈ సమావేశంలో విముక్తి నాయకులూ శ్రీమతి రజని, శ్రీమతి మౌనిక లతో పాటు హెల్ప్ ప్రోగ్రాం మేనేజర్ వి. భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడా లేనివిధంగా విప్లవాత్మకమైన ఆదర్శ సంక్షేమ పాలన జగనన్న ప్రభుత్వం అందిస్తుంది: మంత్రి జోగి రమేష్



పెడన ప్రజా పాలన ప్రతినిధి : నవంబర్ 25, 2023 : దేశంలో ఎక్కడా లేనివిధంగా జగనన్న ప్రభుత్వం విప్లవాత్మకమైన ఆదర్శ సంక్షేమ పాలన నిజాయితీగా నిష్పక్షపాతంగా అందిస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గంలో బంటుమిల్లి మండలంలో ఎంతో ఉత్సాహంగా గత రెండు రోజులుగా సాగుతోంది. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ బంటుమిల్లి మండల పరిధిలో చోరంపూడి గ్రామంలో శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు విస్తృతంగా పర్యటించారు. తొలుత ఆయన చోరం పూడి హైస్కూల్ ప్రాంతం గృహాలకు మంత్రి జోగి రమేష్ సందర్శించి అందర్నీ పేరు పేరున ఆప్యాయంగా పలకరించారు. జగన్మోహన రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ప్రజలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధి వివరాలతో కూడిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంతకం చేసిన కరపత్రాలను ఈ సందర్భంగా వారికి అందజేశారు. ఇల్లు లేని పేదలకు ఇల్లు మంజూరు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటికీ ఎవరైనా అర్హత కలిగిన ప్రజలకు సాంకేతిక కారణాలతో ఏదైనా సంక్షేమ పథకాలు అందకపోతే, ఆ లోపాన్ని సరిదిద్ది వారికి ఆయా పథకాలను అందించడమే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు ఈ కార్యక్రమంలో చోరంపూడి గ్రామ సర్పంచ్ రేవు నాగలక్ష్మి గోపాలకృష్ణ,బంటుమిల్లి ఎంపీపీ వెలివల చిన్నబాబు, ఎంపీటీసీ తిరుమలశెట్టి లక్ష్మి, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, పార్టీ మండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దాల సురేష్,స్థానిక ప్రజా ప్రతినిధులు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి




మైదుకూరు ప్రజా పాలన ప్రతినిధి: మైదుకూరు పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కు క్రీడా సామాగ్రి (వాలీ బాల్స్, ఫుడ్ బాల్స్, చెస్, లూడోస్, స్కిప్పింగ్ రోప్, స్నేక్ అండ్ ల్యాడర్స్, వాలీబాల్ మరియు ఫుడ్ బాల్ నెట్స్) అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో అందజేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాభవాని తెలిపారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగాభవాని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువులతోపాటు, క్రీడల్లో రాణించినప్పుడే శారీరకంగా మానసికంగా, దృఢంగా ఆరోగ్యంగా ఉండగలరని కావున ప్రతి ఒక్కరూ చదువులతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలకు స్వచ్ఛంద సంస్థల సహకారం సంతోషకరమని అన్నారు, ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఖాజా హుస్సేన్, చలమయ్య, సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, వ్యాయామ ఉపాధ్యాయురాలు చంద్రకళ, శ్రీనివాసులు, వాగ్దాదం శివశంకర్ పాల్గొన్నారు.

## సత్తా ఛాటిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విధ్యార్థిని

పోరుమామిళ్ల ప్రజాపాలన ప్రతినిధి: యోగి వేమన యూనివర్సిటీ ఆధ్వర్యంలో, ప్రొద్దుటూరులో గత రెండు రోజులుగా జరుగుతున్నఇంటర్ కాలేజ్ యేట్ స్పోర్ట్స్ మీట్లో పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బియస్సీ విధ్యార్థిని ఎ. రేవతి ట్రిపుల్ జంప్ విభాగంలో ప్రథమ బహుమతి మరియు 400 మీటర్స్ పరుగు పందెం విభాగంలో ద్వితీయ బహుమతి సాధించి సత్తా ఛాటింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సాల్ డాక్టర్ నరేష్ గారు, వైస్ ప్రిన్సాల్ శ్రీ ప్రకాష్ రావు గారు, ఫిషికల్ డైరెక్టర్ నరసింహా రెడ్డి మరియు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది రేవతిని అభినందించారు.

## వై.ఎన్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం




నరసాపురం, నవంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక వై.ఎన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఒకటి, రెండు యూనిట్ల ఆధ్వర్యంలో శనివారం రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పుప్పాల వెంకట కృష్ణారావు ముఖ్యఅతిదిగా పాల్గొని మాట్లాడుతూ 1949 నవంబర్ 26 తేదీన భారత రాజ్యాంగ ప్రతిని ఆమోదించిన సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకొంటున్నామని భారత రాజ్యగం అమలు చేసుకోవడం వల్లనే మనని మనం ప్రజాస్వామ్య మార్గంలో పరిపాలించుకోవడం జరుగుతుందని భారత పౌరులుగా మన హక్కులను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతపల్లి కనకారావు అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్య అతిధిని కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ సభకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్కృత విభాగ అధిపతి కె.వి.ఆర్.బి. వరలక్ష్మి, ఇంగ్లిష్ విభాగ అదిపతి సిహెచ్. సోమేశ్వరి, ఎన్ ఎస్ఎస్ ఆఫీసర్ యాకోబు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా భారత్ వికాస్ సంకల్పయాత్ర



అనకాపల్లి, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 25: శనివారం జిల్లాలో మూడు మండలాలలో భారత్ వికాస్ సంకల్పయాత్ర అనకాపల్లి ఎలమంచిలి మాడుగుల మండలాల్లో ఆరు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ పంపిణీ, ప్రధానమంత్రి వారి ప్రసంగం వినిపించడమైనది. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. అనకాపల్లి మండలం శంకరం, బట్లపూడి గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా ఎంపీపీ గొర్లి సూరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేస్తున్నారని అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. ప్రజలందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చేతుల మీదుగా లబ్ధిదారులకు ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు, వ్యవసాయ డ్రోన్ లను ప్రారంభించారు. గ్రామంలో ఉన్న పారిశుధ్య కార్మికులను సాలువ తో సత్కరించి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో శంకరం గ్రామ సర్పంచ్ పసుపులేటి లక్ష్మీ రామకృష్ణ,వార్డు మెంబర్లు, జిల్లా ,మండల అధికారులు డి ఎల్ డి వో , డిఎం అండ్ హెచ్వో, ఎంపీడీవో లబ్ధిదారులు, ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లు ,పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రారంభం

**రోజుకు ఆరు గ్రామాలకు ప్రచార రథాలు**

**కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం**




విజయనగరం, ప్రజా పాలన ప్రతినిధి నవంబరు 25 ః వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించడం, అర్హులందరికీ అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర శనివారం జిల్లాలో ప్రారంభమయ్యింది. దీనికోసం జిల్లాకు ఆరు అత్యాధునిక ప్రచార రథాలు రాగా, ఇవి తొలిరోజు రాజాం మండలం అంటకాపల్లి, విఆర్ అగ్రహారం, ఎస్.కోట మండలం సీతారామపురం, రేవళ్లపాలెం, విజయనగరం మండలం బియ్యాలపేట, ముడిదాం, నెల్లిమర్ల మండలం పారసాం, పెద బూరాడపేట, గంట్యాడ మండలం రామవరం, సిరిపురం, దత్తిరాజేరు మండలం భూపాలరాజపురం, టి.బూర్జవలసలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్ఇడి స్క్రీన్ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. విద్యార్థులు, స్థానిక కళాకారులు, స్వయం సహాయక సంఘ సభ్యులు ఆలపించిన స్వచ్ఛత గీతాలను ప్రసారం చేశారు. ఆదర్శ రైతును పరిచయం చేశారు. ప్రధానమంత్రి సందేశాన్ని వినిపించడమే కాకుండా, ప్రజలచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పథకాల విజయగాథలను ప్రదర్శించడమే కాకుండా, ప్రధాని సందేశాన్ని కూడా వినిపిస్తామని తెలిపారు. అదేవిధంగా యాత్ర సందర్భంగా వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేసినట్లు సిఇఓ రాజ్‌కుమార్ వివరించారు. కార్యక్రమాల్లో ఆయా మండలాల ఎంపిడిఓలు, ఇతర అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: చీఫ్ విప్ ముదునూరి



నరసాపురం, నవంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) :సంక్షేమం, అభివృద్ధి రెండు రెండు కళ్ళుగా పరిపాలన అందిస్తున్నామని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం కొప్పర్రు గ్రామంలోని పంటకాలువ వద్ద కొప్పర్రు, శేరేపాలెం నుండి మల్లవరంలంక వరకు ఉన్న ఆర్ అండ్ బి రోడ్డుకు, కొప్పరు మంగళ గొట్టిపాలెం వయా రుస్తుంబాద వరకు రూ. 2.70 కోట్ల రూపాయలు ఆర్ అండ్ బి నిధులతో నిర్మించే బీటీ రోడ్డు పనులనుకు శనివారం చీఫ్ విప్, శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్లకు నిధులు మంజూరు చేసిన అనతి కాలంలోనే టెండర్లు పిలిచి పనులు చేపట్టటం జరిగిందని ఈ సంవత్సరం నరసాపురం నియోజకవర్గం లో ఉన్న పూర్తి స్థాయి రోడ్లకు రూ:80, కోట్లతో18.రోడ్లకు నిధులు మంజూరు చేసుకోవడం జరిగిందని తెలిపారు.వీటిలో కొన్ని రోడ్లు పూర్తి చేసుకోగా కొన్ని రోడ్లు మొదలు పెట్టి పనులు జరుగుతున్నాయని, కొన్ని టెండర్ల ప్రక్రియలో ఉన్నాయని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒకపక్క సంక్షేమం, ఒకపక్క అభివృద్ధి రెండు కళ్ళుగా పరిపాలన చేస్తున్నారని అన్నారు. ఎన్నికల లో ప్రజలు తమకు ఓట్లు వేసి గెలిపించారని వారికి సంబంధించి ఏసమస్య ఉన్నా తక్షణం స్పందించి పరిష్కరించే బాధ్యత తమపై ఉందని ఆయన అన్నారు. కొప్పర్రు పెద్దపేట, లిఖితపూడి రోడ్డు పూర్తి చేసామని లింకు రోడ్లు కూడా పూర్తి చేస్తామని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగ రాజు, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, మైలాబత్తుల శ్రీను ,వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, గ్రామ సర్పంచ్ నల్లి వరలక్ష్మి జేమ్స్,ఆర్ అండ్ బి డిఈ జివిఎస్ కిరణ్ కుమార్, ఎంపీటీసీలు బద్దం శాంతకుమారి, వలవల ఏసుబాబు, అందే కవికుమార్ పోలిశెట్టి గోపి, దావీ బ్రహ్మాజీ, బాబా, పులఖండం రామకృష్ణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో జరిగే 48గంటల మహాధర్నాను విజయవంతం చేయండి: సిపిఐ జిల్లా కార్యదర్శి తాతయ్య




గుడివాడ : బిజెపి పాలనలో రైతులు, కార్మికులు సామాన్య ప్రజలపై అనేక బారాలు వేసిన నరేంద్రమోడి పాలనలో జరిగే ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 27, 28 తేదిలలో విజయవాడలో జింఖానా గ్రౌండ్లో 48 గంటలు జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డు సమీపంలో ఏఐటియుసి గుడివాడ కన్వీనర్ గూడపాటి ప్రకాష్‌బాబు, ఆర్‌టిసి యూనియన్ నాయకులు రమణ, ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు దుంపల వెంకటనరసింహారావుల అధ్వర్యంలో మహాధర్నాకు సంఘీ బావంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కార్యదర్శి తాతయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 540 రైతు సంఘాలు, 11 కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్తా అధ్వర్యంలో విజయవాడలో మహాధర్న జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ మహాధర్నాకు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకలు పద్మారావు, శ్రీను, సత్యనారాయణ, నాంచారయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు మరియు మహిళలపై హింస గురించి అవగాహన కల్పించిన వెలుగు సిబ్బంది

కడప ప్రజా పాలన ప్రతినిధి: కడప జిల్లా శ్రీ అవధూత కాశినాయన మండలం వెలుగు మండల సమైక్య కేంద్రంలో ఈ సమావేశం నిర్వహించారు కాశినాయన మండలంలో నర్సాపురం నందు మహిళా సభ్యులతో ర్యాలీ మరియు ప్రతిజ్ఞ సమావేశం మూలను నిర్వహించి బాల్య వివాహాల గురించి మరియు మహిళలపై హింస గురించి అవగాహన కల్పించడం జరిగింది, ఈ సమావేశంలో మండల సమైక్య కార్యదర్శి నజీమా, మరియు వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ సిసి అనంతయ్య, సునీల్, ప్రతాప్, సిద్దయ్య, విజయ్ కుమారి మరియు అకౌంటెంట్ రాజశేఖర్, యానివేటర్స్ ఈ ఓ ఏ ఎస్ మరియు గ్రామ సంఘాల మహిళలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది, ఇలాంటి సమావేశాలు మరెన్నో జరుపుకోవాలని చాలా సంతోషకర విషయమై ని వెలుగు ఏపిఎం ఆయన వారితో తెలియజేశారు.

## కొత్తోట గ్రామంలో తెదేపా భవిష్యత్తు గ్యారంటీ.



నరసాపురం, నవంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం మొగల్తూరు మండలం కొత్తోట గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని గ్రామంలోని ఇంటింటికి తిరిగి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ పథకంలోని ముఖ్యమైన ఐదు ప్రధానాంశాలను ప్రజలకు వివరించి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను అందజేశారు. రానున్న ఎన్నికలలో వైసీపీ అవినీతి ప్రభుత్వానికి తెర దించి తెలుగుదేశం పార్టీకి ఘనవిజయం చేకూర్చాలని ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల తెదేపా అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు జోగి పండు, మల్లాడి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి.



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రచించి నవంబర్ 26వ తేదీన ప్రభుత్వానికి అప్పగించిన దినం రోజున భారతదేశ పౌరులందరూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని దానిలోని ఆర్టికల్స్ అన్ని సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య, దళిత హక్కుల జిల్లా కార్మిక పోరాట సమితి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటరమణ పేర్కొన్నారు.శనివారం నాడు బద్వేల్ పట్టణంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ రాజ్యాంగంలోని 22 విభాగాలు 12 షెడ్యూల్లు 395 ఆర్టికల్స్ రూపొందించడం జరిగిందని, వాటి వల్ల పేద బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి మార్గంలో ప్రయాణించడానికి ఈ ఆర్టికల్స్ ఉపయోగపడతాయని, ముఖ్యంగా ఆయన కల్పించిన ఓటు హక్కు ప్రజలకు వజ్రాయుధం లాంటిదని, దాన్ని ఉపయోగించుకొని పాలకులవుతారో అమ్ముకొని బానిసలు అవుతారో తేల్చు కోవాలని, బహుజన మేధావులారా, అంబేద్కర్ లిస్టు వాదులారా అంబేద్కర్ కలలుగన్న రాజ్యాం రావాలంటే ప్రతి ఒక్కరూ ప్రశ్నించే గొంతుగా కావాలని బహుజన రాజ్యాది కారా దిశగా పయనించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని హార్టికల్స్ ప్రకారం నేటి ప్రభుత్వాలు పాటించకుండా ఎవరికివారు ఇష్టమైన రీతిలో రాజ్యాంగాన్ని చేస్తున్నారని రాజ్యాంగంలోని ఆర్టికల్ ప్రకారం ప్రజలు నడుచుకొన్నానాడు తప్పక బహుజన రాజ్యాధికారం వస్తుందని కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి పట్టణ కార్యదర్శి మునిరత్నం పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యార్థులచే 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవాల ర్యాలీ

### రోగి భద్రతను నిర్ధారించడానికి ఫార్మసిస్టులో తయారవ్వండి




గోకవరం ప్రజా పాలన నవంబర్ 25: రోగి భద్రతను నిర్ధారించడానికి ఫార్మసిస్టులో తయారవ్వండి.మండల కేంద్రం గోకవరంలో ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ డి ఫార్మసీ, బీఫార్మసీ, ఎం ఫార్మసీ ఫార్మా డి విద్యార్థిని విద్యార్థులచే చైర్మన్ కనకరాజు ఆధ్వర్యంలో ర్యాలీ ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు మాట్లాడుతూ మా ఆదర్శ కళాశాల విద్యార్థులచే నేడు గోకవరంలో ఎల్ఐసి ఆఫీసు నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ గా మందులను సకాలంలో వాడాలని, భయం వేడండి ఫార్మసిస్ట్ మీ వెన్నంటే ఉన్నారు అని నినాదంతో ర్యాలీ కొనసాగిందని తెలియజేశారు.ఫార్మసీ ఉత్తమమైన రంగం అని వైద్య రంగంలో ఫార్మసీ యొక్క పాత్ర చాలా ప్రధానమైనదని ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం. రోగ్ యొక్క వ్యాధి నిర్ధారణ చేయడంలో డాక్టర్ యొక్క పాత్ర ఎంత ప్రధానము వ్యాధిని నివారించడంలో ఫార్మసిస్ట్ యొక్క పాత్ర అంతే ముఖ్యమని సెక్రటరీ డాక్టర్ నాగమణి తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ ఉంటారని, విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఇటువంటి కార్యక్రమంలో పాల్గొంటారని వైస్ ప్రిన్సిపల్ సుజిని తెలియజేశారు. ఈ ర్యాలీలో సుమారు 300 మంది విద్యార్థులు ఉపాధ్యాయ బృందం కామేష్ ప్రేమ్ కుమార్, సంకీర్తన, గణేష్ ఆషిక పద్మ, దీప్తి దీపిక, రామలక్ష్మి, వలస రెడ్డి, మాధురి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కృప ప్రతి ఒక్కరిపై ఉండాలి: టిడిపి నాయకులు వెనిగండ్ల



గుడివాడ : అన్ని దానాలలో కెల్లా అన్నదానం శ్రేష్టమైనది, అమ్మవారి కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని టిడిపి నాయకులు వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక పుల్లలపాడు వంతెన వద్ద ఉన్న అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల ఘనంగా నిర్వహించిన సందర్భంగా శాంతి నిమిత్తం ఓల్డ్ ఐరన్ మర్చంట్స్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ అతిధులుగా టిడిపి నాయకులు వెనిగండ్ల రాము, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మజ్జి శ్రీనివాస్, మిక్కిలినేని రమేష్, పెద్దింటి రమేష్, పొగిరి రమణ, వల్లూరి గణపతి, వల్లూరి పారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యదేవర సుబ్బారావు సంస్మరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



నందిగామ నవంబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి విశ్రాం త కెవిఆర్ కళాశాల అధ్యాపకులు సూర్యదేవర సు బ్బారావు సంస్మరణ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటిం చారు ఈ కార్యక్రమంలో కెవిఆర్ కళాశాల అధ్యాపకులు ఉప్పులూరి వాసుదేవరావు తదితర ప్రజా నాయ కులు పాల్గొన్నారు


## అన్ని రంగాలలో మహిళల అభ్యున్నతే టిడిపి లక్ష్యం: మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట నవంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి: 18 వ వార్డులో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారుఈ సందర్భంగా తాతయ్యమా ట్లాడుతూమహిళలు అన్ని రంగాల్లోముందుండాలన్న లక్ష్యంతో వారికి తెలుగుదేశంపార్టీ పెద్దపేటవేస్తుందని, తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు చ దువుకుంటున్నా ఒక్కొక్కరికి రూ.15వేలు అందిస్తుం ది.18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఐదు సంవత్సరాలలో రూ.90 వే లు వారి ఖాతాలో జమ చేస్తుంది. ఆర్టీసీ బస్సులలో మహిళలందరికీ టిక్కెట్ లేని ఉచిత ప్రయాణ సౌక ర్యం కల్పిస్తుంది. ఆస్తిలో మహిళలకు సమాన హక్కు, బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు, డ్వాక్రా పథకాల ఏర్పాటుతో వారి జీవితాల్లో వెలుగు నింపిన ఘనత తెలుగుదేశంపార్టీదేననిఅన్నారు ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, ,చేరుపల్లి నాగరాజు,షేక్ ఖాసిం,బొ క్కల కోటయ్య, ఎల్లోజి, సర్వేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# సీఎం జగన్ సారథ్యంలో మోడల్ స్టేట్ గా ఏపీ

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఏపీ ఒక మోడల్ స్టేట్ గా మారిందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58 వ డివిజన్ 240 వ వార్డు సచివాలయ పరిధిలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డితో కలిసి శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. భరతమాత కాలనీలో విస్తృతంగా పర్యటించి 132 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు స్థానికుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంత ప్రజలకు చేయగలిగినంత మంచి చేశామని మల్లాది విష్ణు తెలిపారు.రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల దృష్టిని ఆకర్షించేలా సుపరిపాలన అందిస్తున్నారని మల్లాది విష్ణు అన్నారు. అది చూసి ఓర్వలేక టీడీపీ, బీజేపీ, జనసేన రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను మసకబార్చే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. చివరకు ఏపీలో ఒక్క ఓటు, సీటు లేని సీపీఐ నాయకులు కూడా మాపై విమర్శలు చేస్తున్నారని అన్నారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నడిపిస్తున్నట్లు పురంధేశ్వరి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మల్లాది విష్ణు అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు కేటాయించే నిధులు కాకుండా విభజనతో నష్టపోయిన ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకంగా కేటాయించిన నిధులేమైనా ఉంటే సమాధానం చెప్పాలన్నారు. మరోవైపు ఫిషింగ్ హార్బర్ ప్రమాదాన్ని జనసేన అధినేత రాజకీయం చేయడం సిగ్గుచేటని మల్లాది విష్ణు అన్నారు. ఎక్కడ, ఏం జరిగినా రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఆపాదించడం సరికాదని ప్రమాదం జరిగిన మూడు రోజుల్లోనే మత్స్యకారులకు అండగా నిలబడి, దాదాపు రూ.7.5 కోట్లు సాయం అందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. 49 మంది పడవల యజమానులు, వాటి పై ఆధారపడిన మరో 450 మందికి కూడా ఆర్థిక సాయం చేస్తే దానిని కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. అదే చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు హుదూద్, తిత్లీ తుఫానుల్లో నష్టపోయిన బోటు యజమానులను కనీసం ఆదుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికే తెలంగాణ ఎన్నికలలో టీడీపీ, జనసేన చేతులెత్తేశాయని రానున్న ఎన్నికల్లో ఏపీలోనూ ఇరు పార్టీలు భూస్థాపితం కావడం ఖాయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, వరప్రసాద్, సతీష్, వెంకట్, తోట వెంకటేశ్వరరావు, అంజిరెడ్డి, తోపుల వరలక్ష్మి, శోభన్, మహేశ్వరి, ఇతర నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## నూతన ఎంపీడీవో శ్రీ హర్షసాయి ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానును మర్యాదపూర్వక కలయిక



జగ్గయ్యపేట నవంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి: జగ్గ య్యపేట మండలానికి నూతన ఎంపీడీవో గా బాధ్య తలు స్వీకరించిన శ్రీ హర్షసాయి ప్రభుత్వ విప్ సామి నేని ఉదయభానును ఆయన ఇంటి వద్ద మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు ఈ కా ర్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు ప్రజాప్రతినిధు లు తదితరులు పాల్గొన్నారు




# 'గుంటూరు కారం' అవి కూడా వేరే లెవెల్ అట




సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ మూవీ గుంటూరు కారం ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వేగంగా షూటింగ్ ని జరుపుకుంటోంది. ఈ మూవీలో సూపర్ స్టార్ మహేష్ బాబు చాలా ఏళ్ళ తరువాత మాంచి ఊర మాస్ పాత్ర చేస్తుండగా ఆయనకు జోడీగా మీనాక్షి చౌదరి, శ్రీలీల నటిస్తున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న ఈ మూవీని హారికా హాసిని క్రియేషన్స్ సంస్థ పై సూర్యదేవర రాధాకృష్ణ భారీ స్థాయిలో నిర్మిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నారు. విషయం ఏమిటంటే, ఈ మూవీ కి సంబంధించి లేటెస్ట్ న్యూస్ ఏమిటంటే, ఇప్పటికే స్టోరీ, స్క్రీన్ ప్లే, సాంగ్స్, ఎంటర్టైన్మెంట్, బీజీఎమ్ వంటి అంశాల విషయంలో ఎంతో కేర్ తీసుకున్న మేకర్స్, మూవీలో యాక్షన్ సన్నివేశాలు అలానే ఫైట్స్ ని కూడా అద్భుతంగా తెరకెక్కిస్తున్నారట. దర్శకుడు త్రివిక్రమ్ గుంటూరు కారం కోసం రేయింబవళ్లు ఎంతో కష్టపడి వర్క్ చేస్తున్నారని, మిగతా విభాగాలతో పాటు ఫైట్స్ కూడా వేరే లెవెల్లో ఉంటాయని టాక్. గతంలో మహేష్, త్రివిక్రమ్ ల కాంబినేషన్ లో వచ్చిన అతడు మూవీలోని పొలం ఫైట్, టెంపుల్ ఫైట్ ఎంతో గొప్ప పేరు సొంతం చేసుకోగా, ఇందులోని భారీ ఫైట్స్ కూడా అంతకు ఏమాత్రం తగ్గని విధంగా ఉంటాయట. కాగా ఈ మూవీ 2024 సంక్రాంతి కానుకగా జనవరి 12న గ్రాండ్ గా ఆడియన్స్ ముందుకి రానుంది.

# "హాయ్ నాన్న" మేకర్స్ కూడా ఇంట్రెస్టింగ్ మూవ్.!





ప్రస్తుతం టాలీవుడ్ నుంచి రానున్న పలు చిత్రాల్లో నాచురల్ స్టార్ నాని హీరోగా మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా డెబ్యూ దర్శకుడు శౌర్యువ్ తెరకెక్కించిన ఓ ఎమోషనల్ రైడ్ చిత్రం "హాయ్ నాన్న". మరి లేటెస్ట్ గా వచ్చిన ట్రైలర్ తో మరిన్ని అంచనాలు ఇది అందుకోగా ఇక సినిమా కోసమే అంతా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమా విషయంలో మేకర్స్ ఎంత కాన్ఫిడెంట్ గా ఉన్నారు అనే దానికి మరో సాలిడ్ స్టెప్ ని వారు తీసుకున్నారు.ఈ సినిమా రిలీజ్ కి ముందే తెలుగు స్టేట్స్ లో అయితే పైడ్ ప్రీమియర్స్ ని మేకర్స్ లాక్ చేస్తున్నట్టుగా ఇపుడు కన్ఫర్మ్ అయ్యింది. మరి దీని బట్టి సినిమా పట్ల వారు ఎంత నమ్మకంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఆల్రెడీ సినిమా రిలీజ్ ని డిసెంబర్ 7కి లాక్ చేయగా 6వ తేదీ రాత్రి నుంచి తెలుగు రాష్ట్రాల్లో హాయ్ నాన్న పైడ్ ప్రీమియర్ షోస్ పడిపోనున్నాయి. మరి దీనికి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి.

# క్రాస్ రోడ్స్ లో "భగవంత్ కేసరి" తో బాలయ్య హ్యాట్రిక్ రికార్డ్.!

నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల ఒక ముఖ్య పాత్రలో దర్శకుడు రావిపూడి తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం "భగవంత్ కేసరి". భారీ అంచనాలు నడుమ వచ్చి వాటిని రీచ్ అయ్యిన ఈ చిత్రం బాలయ్య కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్స్ లో ఒకటిగా నిలిచింది. మరి అఖండ వీరసింహా సింహా రెడ్డి తర్వాత వచ్చిన ఈ చిత్రం లేటెస్ట్ గా ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో కూడా సాలిడ్ రికార్డుని సెట్ చేసింది. మరి బాలయ్యకి ఆల్రెడీ గత రెండు సినిమాలు కూడా క్రాస్ రోడ్స్ లో 1 కోటి గ్రాస్ వసూలు చేయగా ఇప్పుడు భగవంత్ కేసరి కూడా ఈ లిస్ట్ లో చేరి మన సీనియర్ హీరోస్ లో హ్యాట్రిక్ 1 కోటి గ్రాసింగ్ సినిమాలు ఉన్న హీరోగా నిలిపింది. మొత్తానికి ఓటిటిలో వచ్చే నాటికి భగవంత్ కేసరి మేనియా ఇలా ఎండ్ అయ్యింది అని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించగా షైన్ స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహించారు.




# వెడ్డింగ్ మ్యాగజైన్ కవర్‌పై స్కూప్




కరిష్మా తన్నా టెలివిజన్ రంగం నుంచి వెండితెరకు పరిచయమైన ప్రతిభావంతమైన నటి. యూత్ అత్యంత ఇష్టపడే విజయవంతమైన నటీమణులలో ఒకరు. ఈ బ్యూటీ రెండు దశాబ్దాలకు పైగా పరిశ్రమలో ఉంది. చాలా కృషి అంకితభావంతో తనకంటూ ఒక పేరు తెచ్చుకుంది. క్యుంకీ సాస్ భీ కభీ బహు థీ సీరియల్ తో హిందీ టీవీ రంగంలో అడుగుపెట్టింది. కహీ తో మిలేంగే, క్కోయి దిల్ మే హై మొదలైన షోలలో భాగమైంది. ఇటీవల స్కూప్‌లో తన నటనతో అందరినీ ఆశ్చర్యపరిచింది. కరిష్మా తన్నా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. విపరీతమైన అభిమానులను కలిగి ఉంది. ఇటీవల తాను వర్కౌట్ చేస్తున్న వీడియోను పోస్ట్ చేసి తన తీవ్రమైన గాయాల గురించి మాట్లాడింది. కానీ ఇప్పటికీ తన పనిని వదులుకోలేదు. ఆమె పోస్ట్‌కి క్యాప్షన్ ఇచ్చింది. నేను నా కోసం, నా కోసం పని చేస్తున్నాను. భుజానికి గాయం అయింది. మోకాలికి కూడా గాయం కానీ ప్రదర్శన తప్పక కొనసాగుతుంది... అని తన పట్టుదలను ఆవిష్కరించింది. ఇంతలోనే ఇప్పుడు పాపులర్ వెడ్డింగ్ మ్యాగజైన్ కవర్ పేజీపై కరిష్మా తన్నా ప్రత్యక్షమైంది. ఈ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వేవ్స్ క్రియేట్ చేస్తోంది. కరిష్మా తన్నా కవర్ గాళ్ అవతారం పెప్పీగా ఉందంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. ముదురు ఆకుపచ్చ బ్లౌజ్, కాంబినేషన్ పరికిణీ దానికి తగ్గట్టు వడ్డానం లుక్ సంథింగ్ స్పెషల్ గా స్ట్రైకింగ్ గా కనిపిస్తోంది. ఎంపిక చేసుకున్న ఆభరణాలు ఈ డ్రెస్ తో మ్యాచ్ అయ్యాయి. ప్రేమ వేడుకలో సంప్రదాయం గ్లామర్‌ను కలుస్తుంది. ఇప్పుడు మ్యాజిక్‌ను ఆనందించండి అంటూ ఈ ఫోటోషూట్ కి కరిష్మా క్యాప్షన్ ఇచ్చింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. కరిష్మా చివరిసారిగా హన్సల్ మెహతా దర్శకత్వం వహించిన స్కూప్‌లో కనిపించింది. సిరీస్ లో జర్నలిస్ట్ జిగ్నా వోరా రచన, బెస్ట్ సెల్లర్ బిహైండ్ బార్స్ ఇన్ బైకుల్లా: మై డేస్ ఇన్ ప్రిజన్ ఆధారంగా ఈ సిరీస్ రూపొందించబడింది.

# కన్నప్ప కోసం మంచు హీరో కొత్త టాలెంట్



విలక్షణ నటుడు మంచు మోహన్ బాబు ఫ్యామిలీ నుంచి హీరోగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ బిల్డ్ చేసుకున్న నటుడు మంచు విష్ణు. కెరియర్ లో చెప్పుకోదగ్గ సక్సెస్ ఫుల్ సినిమాలు లేకపోయిన కూడా ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు కొత్త కథలను అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఓ విధంగా మంచు విష్ణుకి కలిసి రావడం లేదని చెప్పాలి. చివరిగా జిన్నా సినిమాతో మంచు విష్ణు ప్రేక్షకుల ముందుకి వచ్చారు. ఈ సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేదు. మంచు విష్ణు చేసే సినిమాలకు చాలావరకు అతనే నిర్మాతగా ఉంటారు. 24 ఫ్రేమ్స్ బ్యానర్ లో మూవీస్ వస్తూ ఉంటాయి. ప్రస్తుతం మంచు విష్ణు తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పను పాన్ ఇండియా స్థాయిలో చేస్తున్నారు. ఈ సినిమాలో మెయిన్ లీడ్ రోల్ లో నటించడంతో పాటు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. హిందీలో పౌరాణిక కథలతో ఎన్నో సీరియల్స్ చేసిన ముఖేష్ కుమార్ సింగ్ ఈ మూవీతో టాలీవుడ్ లో దర్శకుడుగా పరిచయం అవుతున్నారు. రీసెంట్ గా ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ కి చాలా ఇంప్రెషన్స్ వచ్చాయి. ఇదిలా ఉంటే ఇప్పుడు మంచు విష్ణు పెన్ను పట్టి రైటర్ గా కూడా మారారు. తనికెళ్ల భరణి రాసిన కన్నప్ప కథకి మాటలు, స్క్రీన్ ప్లే మంచు విష్ణు సమకూర్చినట్లు పోస్టర్ లో ఉంది. ఈ ట్రెండ్ కి కనెక్ట్ అయ్యే విధంగా ఆయన కన్నప్ప కథకి డైలాగ్స్, స్క్రీన్ ప్లే అందించినట్లుగా టాక్ వినిపిస్తోంది. గతంలో మంచు విష్ణు సంపూర్ణేష్ బాబు హీరోగా నిర్మించిన సింగం 123 సినిమాకి కథ అందించారు. అయితే అది కంప్లీట్ సెటైరికల్ మూవీ కావడంతో మంచు విష్ణు టాలెంట్ ని పెద్దగా ఎవరు గుర్తించలేదు. ఇప్పుడు కన్నప్ప సినిమా సక్సెస్ అయితే మాత్రం రైటర్ గా కూడా మంచు విష్ణు కి మంచి ఎస్టాబ్లిష్మెంట్ దొరికే అవకాశం ఉందని టాలీవుడ్ సర్కిల్ లో వినిపిస్తున్న మాట. మరి ఇది ఎంతవరకు సాధ్యమవుతుందనేది వేచి చూడాలి.

# పరశురామ్ తో గొడవ క్లారిటీ వచ్చేసింది..!



గీతా ఆర్ట్స్ లో గీతా గోవిందం సినిమా చేసిన పరశురామ్ ఆ తర్వాత అదే బ్యానర్ లో మరో సినిమా చేయాల్సి ఉన్నా మహేష్ కోసం బయటకు వచ్చి సినిమా చేశాడు. మహేష్ తో సర్కారు వారి పాట తర్వాత గీతా ఆర్ట్స్ తోనే పరశురాం సినిమా చేయాల్సి ఉన్నా సడెన్ గా దిల్ రాజుతో సినిమా లాక్ చేశాడు. విజయ్ దేవరకొండ హీరోగా పరశురామ్ డైరెక్షన్ లో వస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా గీతా ఆర్ట్స్ లో చేయాల్సిందని అనుకున్నారు. పరశురాం చేసిన పనికి అల్లు అరవింద్ ఒక ఈవెంట్ లో ఇన్ డైరెక్ట్ గా కామెంట్ చేశారు. ఈ వ్యవహారం పై నిర్మాత బన్నీ వాసు క్లారిటీ ఇచ్చారు. గీతా గోవిందం తర్వాత విజయ్ పరశురామ్ కాంబినేషన్ లో ఒక సినిమా చేయాలని అనుకున్నాం అందు కోసం ఒక కథ కూడా ఓకే అయ్యింది. ఆ టైం లో విజయ్ ఫోన్ చేసి పరశురాం చెప్పిన ఇంకో కథ నచ్చి దిల్ రాజు బ్యానర్ లో ఈ సినిమా చేస్తానని చెప్పాడు. ఈ విషయం అరవింద్ గారిని, నన్ను ఎంతో బాధపెట్టిందని అన్నారు బన్నీ వాసు. పరశురామ్ ఆ విషయాన్ని చెప్పలేదు. ఆ మిస్ కమ్యునికేషన్ వల్ల వేం హర్టయ్యాం. ఆ టైం లో వేడి మీద అలా కామెంట్ చేశారు. విషయం అతని ద్వారా కాకుండా వేరే వాళ్ల ద్వారా తెలియడం బాధపెట్టింది. ఆ తర్వాత పరశురాం ఫోన్ చేసి 14 రీల్స్ లో ఉండగా అనుకున్న లైన్ ఫోన్ లోనే దిల్ రాజు సినిమా ఓకే చేశారని ఆ విషయం పొద్దున చెబుదామని అనుకునేలోగా ఇలా అయిపోయిందని వివరణ ఇచ్చారట. దిల్ రాజు కూడా ఫోన్ చేసి సినిమాలో వాటా కావాలంటే తీసుకో అన్నారు. కానీ అరవింద్ గారు అలా వద్దని చెప్పారు. ఇప్పుడు మ్యాటర్ అంతా సెటిల్ అయ్యింది. విజయ్ పరశురాం కాంబినేషన్ లో మా బ్యానర్ లో సినిమా ఉంటుందని బన్నీ వాసు చెప్పారు. ఆ టైం లో డైరెక్టర్ మీద కోపం తో అల్లు అరవింద్ ప్రెస్ మీట్ కూడా పెట్టాలని అనుకున్నారు. కానీ ఈ గ్యాప్ లోనే మ్యాటర్ సెటిల్ చేసుకున్నారు. మొత్తానికి పరశురాం చెప్పాలనుకున్న మ్యాటర్ లేట్ అవ్వడం వల్ల అల్లు అరవింద్ హర్ట్ అయ్యారని తెలుస్తుంది. అయితే ఇప్పుడు అంతా సర్దుమణిగింది కాబట్టి విజయ్ పరశురాం మరో సినిమా చేయాలని గీతా ఆర్ట్స్ ప్లానింగ్ లో ఉంది.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com.
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.